విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 11 సెప్టెంబరు 2024 8 పేజీలు

విశాఖ ఉక్కు పరిరక్షణకై
త్యాగాలకు సిద్ధం

పరిశ్రమ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి... గుంటూరు నిరసనలో రాధాకృష్ణమూర్తి, రమాదేవి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆంధ్రులు పదవి, ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు మరోమారు త్యాగపూరిత పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవిలు పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే విధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత కార్మిక సంఘాలు, రైతు సంఘాల సమన్వయ కమిటీల పిలుపుమేరకు గుంటూరు శంకర్‌విలాస్ సెంటర్‌లో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్, సీఐటీయూ తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, రైతు సంఘం(సీపీఐ) జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, రైతు సంఘం (సీపీఎం) జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, ఏపీఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కూరపాటి కోటయ్యలు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌కు గనులు కేటాయించకుండా ప్లాంట్ ఉత్పత్తిని తగ్గించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ అని, దేశంలోని -మిగతా 2 లో ...

వరద బాధితులను
ఆదుకోవాలి

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారీ వర్షాలతో బుడమేరు వాగు పొంగి విజయవాడ నగరాన్ని ముంచెత్తిన నేపథ్యంలో సింగనగర్, పాత రాజరాజేశ్వరి పేట, భవానీపురం, గట్టువెనుక ప్రాంతం, మిల్క్ ప్రాజెక్ట్ ఏరియా, న్యూ రాజరాజేశ్వరి పేట తదితర ప్రాంతాలు ముంపుకు గురై ప్రజలు కష్టాల్లో మునిగిన సందర్భంగా దాతృత్వానికి మారుపేరు గాంచిన పాపులర్ షూ మార్ట్ గ్రూప్ సంస్థల చైర్మన్ చుక్కపల్లి అరుణ్ కుమార్, 300 దుప్పట్లు, 300 టవల్స్ సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ద్వారా వరద బాధితులకు అందజేశారు. చుక్కపల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పది రోజులుగా భోజన వసతి ఏర్పాట్లు, ముంపుకు గురైన ప్రాంతాలకు మరింత సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ చుక్కపల్లి పాపులర్ షూమార్టు సంస్థల -మిగతా 2 లో ...

కేంద్రం సాయం చేయాలి

సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వరద ముంపులో చిక్కుకున్న సింగినగర్ 58వ డివిజన్ అడితి ఎలమందయ్య వీధిలోని వారికి సీపీఐ ఆధ్వర్యంలో టవల్, దుప్పట్లు- ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణ, బుడమేరు వరద ముంపులో మునిగిపోయిన విజయవాడ నగరాన్ని జాతీయ విపత్తుగా భావించి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సర్వస్వం -మిగతా 2 లో ...

ప్రైవేటీకరణ మానుకోవాలి

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-వినుకొండ: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయుసి, సిఐటియు కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్లో ఏఐటీయూసీ నాయకులు బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మారుతి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన -మిగతా 2 లో ...

సమస్యలు కేంద్ర బృందానికి తెలపండి

నేడు కంకిపాడులో కేంద్ర బృందం పర్యటన : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర- కంకిపాడు : వరద ప్రభావ ప్రాంతమైన మద్దూరు, కాసరనేనివారిపాలెంలో మంగళవారం కలెక్టర్ డీకే బాలాజీ పర్యటించారు. ముంపు ప్రాంత రైతులతో ఆయన పంట నష్టాలపై అడిగితెలుసుకున్నారు. ముంపునకు గురైన పంటలను ఆయన స్వయంగా పరిశీలించారు. అరటి, కంద, పసుపు, తమలపాకు రైతులు తీవ్రంగా నష్టపోయామని కలెక్టర్ ఎదుట మొర్రపెట్టుకున్నారు. ఈ ప్రాంతంలో కేంద్ర బృందం పర్యటించనున్నదని, మీ సమస్యలు కేంద్ర బృందానికి తెలపాలన్నారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఉన్నారు.

రుణాలు రీషెడ్యూల్ చేయండి

ప్రత్యేక డీసీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో వరద ముంపు ప్రాంతాల్లోని బాధితుల అన్నిరకాల బ్యాంకు రుణాలు రీషెడ్యూల్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బ్యాంకర్లకు సూచించారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో ఇటీవల వచ్చిన వరదలను ప్రకృతి వైపరీత్యంగా ప్రకటించటానికి ప్రత్యేక డిస్ట్రిక్ కన్సల్టేటివ్ కమిటీ(డీసీసీ) సమావేశం మంగళవారం జరిగింది. కలెక్టర్ -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

వరద బాధితులను ఆదుకోవాలి

దాతృత్వాన్ని కొనియాడారు. చుక్కపల్లి అరుణ్ కుమార్, చుక్కపల్లి విజయకుమార్, చుక్కపల్లి అవినాష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవింద రాజులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం సాయం చేయాలి

నష్టపోయిన వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి. భాస్కరరావు, తాడి పైడయ్య, కొట్టు రమణారావు, అపరబోతు రాము, స్థానిక పార్టీ నాయకులు కె. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు రీషెడ్యూల్ చేయండి

నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో ఆగష్టు 30, 31 తేదీలలో 24 గంటలల్లోనే దాదాపు 27 సెంటీమీటర్ల భారీ వర్షాలు కురవటం, కృష్ణానదికి అత్యధికంగా 11.4 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావటంతో 10 మండలాలు వరద ముంపుకు గురయ్యాయన్నారు. ముఖ్యంగా కృష్ణ నదికి సమీపంలో ఉన్న కొల్లిపర, తుళ్ళూరు మండలాల్లో లంక గ్రామాలు వరద నీటిలో మునిగిపోయాయన్నారు. జిల్లాలో 33 వేల హెక్టార్లలో వ్యవసాయ పంటలకు నష్టం జరగటంతో పాటు, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని, పశువులు వరదనీటిలో కొట్టుకుపోవటం, చనిపోవటం జరిగిందన్నారు. చేనేత పరిశ్రమకు సంబంధించి రా మెటీరియల్ పాడైపోవటంతో పాటు, మగ్గాలు దెబ్బతిన్నాయని, చేపల వలలకు నష్టం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లోని నివాసాల్లోకి వరద నీరు వచ్చి నాలుగు రోజులు నిలిచి ఉండటం వలన పాక్షికంగా ఇళ్ళు దెబ్బతినటంతో పాటు ఇంటిలో సామన్లు కొట్టుకుపోవటం, మంచాలు, పరుపులు, వాషింగ్ మిషన్లు, ఫ్రిడ్జ్‌లు పాడైపోయాయన్నారు. చిరు, వీధి వ్యాపారుల వాహనాలు, ఆటోలు, కార్లు సైతం వరద ముంపుకు కొట్టుకుపోవటంతో పాటు పాడైపోయాయన్నారు. ముంపు ప్రాంతాల్లో పునరావాస, సహాయ చర్యలు పర్యవేక్షించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించిన సమయంలో బాధితులు వరద వలన చాలా నష్టం జరిగిందని పంటలకు, చిరు వ్యాపారాలకు, ఇతర అవసరాలకు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు చెల్లింపుల్లో ఇబ్బందులుపడాల్సి వస్తుందని కొంత సమయం కావాలని కోరటం జరిగిందన్నారు. వరద వలన వీకర్ సెక్షన్స్‌కు చెందిన ప్రజల చిరు వ్యాపారాలు, జీవనోపాధులకు నష్టం జరిగినందున తిరిగి వారు వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆర్ఎం జవహర్, నాబార్డు డీడీఎం శరత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీందర్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ది కంకిపాడు టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం

అధ్యక్ష,కార్యదర్శులుగా నాగేశ్వరరావు, కేజియా

విశాలాంధ్ర-కంకిపాడు: ది కంకిపాడు టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నిక మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో సభ్యులందరూ పాల్గొని ఏకగ్రీవం చేశారు. సొసైటీ అధ్యక్షుడిగా ఇంటూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పీకా ఇమ్మానియేలు, కార్యదర్శిగా కేజియాలు, డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పాలక వర్గాన్ని సంఘ సభ్యులు, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీ చంద్రశేఖర్, ఆర్థిక కార్యదర్శి కే మాధవరావు, రాష్ట్ర అధనపు ప్రధాన కార్యదర్శి ఎంవీఎస్ఎన్ ప్రసాద్‌లు పూలమాలలు వేసి సన్మానించారు. పీ మౌలాలి, అబ్దుల్ ఖాలిక్, మీర్జా హుసేన్, వీ వెంకటేశ్వరరావు, పీడీ ప్రసాదరావు, జీ జయరాజ్, పీ సుజాత, కేజే మోహనరావులను డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రైతులకు వ్యవసాధికారుల సూచనలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన వరి, చెరకు పొలాల్లో రైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి శాస్త్రవేత్త డాక్టర్ డి. సుధారాణి(కీటక నివారణ విభాగం) ఉయ్యూరు వివరించారు. మంగళవారం మర్రివాడ, కపిలేశ్వరపురం లలో వరి, చెరకు పొలాలను శాస్త్రవేత్తలు పరిశీలించారు.ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ వరిలో పిలక దశ నుంచి చిరు పొట్ట దశ (50-60 రోజులు) లో నాలుగు ఐదు రోజుల వరకు నీటిలో ముంపుకు గురైన తట్టుకోనే అవకాశం ఉందని ఈ పరిస్థితుల్లో అధిక నీటిని బయటకు వదిలి వెంటనే ఎకరానికి 20కి., యూరియా 20కి, పోటాష్ కాంప్లెక్స్ ఎరువులు వాడాలని సూచించారు. డాక్టర్ పద్మావతి (అగ్రానమి విభాగం, ఎఆర్స్ ఘంటశాల) మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎ.ఒ.ఎస్.గణేష్ రెడ్డి మర్రివాడ కపిలేశ్వరపురం రైతులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణకై త్యాగాలకు సిద్ధం

అన్ని స్టీల్ ప్లాంట్‌లకు గనులు కేటాయించగా విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మాత్రం కేటాంచకపోవటం అన్యాయమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో టీడీపీ, జనసేన, వైసీపీలు కూడా దోబూచులాడుతున్నాయే తప్పా తమ అభిప్రాయాలను వెల్లడించటం లేదని అన్నారు. కేంద్రం కూడా ద్వంద వైఖరి విడనాడి విశాఖ ప్లాంట్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వలి, మెడికల్ రిప్రజెంటేషన్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎన్కే సలీం తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ చిష్టీ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి, నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, నాయకులు మంగా శ్రీనివాసరావు, రాంప్రసాదు, పుప్పాల సత్యనారాయణ, దాసు, సీఐటీయూ పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, అధ్యక్షులు బి.సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, నాయకులు జగన్నాధం, విరల్ రెడ్డి, కిసాన్ ఫెడరేషన్ నాయకులు కాలువ శ్రీధర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాశింవలి, టి.శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్కే మస్తాన్‌వలి, కాశిం షహీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ మానుకోవాలి

నరేంద్ర మోదీ బీజేపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని ఆనాడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని విభజన హామీలు అమలు చేస్తామని ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నమ్మించి తీరని ద్రోహం చేశారని, ప్రత్యేక హోదా ఇవ్వక పోగా పదేళ్లుగా రాష్ట్రానికి చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను అమలు చేయాల్సిన విభజన హామీలను అమలు చేయ లేదని తన సొంత రాష్ట్రమైన గుజరాత్ కు బీజేపీ పాలిత రాష్ట్రాలకు నిధులను మళ్లించుకుంటూ ఆంధ్ర రాష్ట్రానికి సవతి తల్లి ప్రేమ చూపిస్తు అన్యాయం చేస్తున్నారని ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. అధికారంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి రాష్ట్రానికి రావాల్సిన నిధులను ప్రత్యేక హోదాను సాధించి విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే. హనుమంతరెడ్డి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, సీపీఐ నాయకులు పిస్సబోయిన వెంకటేశ్వర్లు, సిపిఎం పట్టణ కార్యదర్శి బొంకూరు వెంకటేశ్వర్లు, ముని వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, సిపిఐ నాయకులు పఠాన్ లాల్ ఖాన్, ఎ. పవన్ కుమార్, షేక్. కిషోర్, షేక్ మస్తాన్ సోదాల సాంబయ్య కే. మల్లికార్జునరావు ధూపాటి మార్కు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు వేగవంతం : ఎమ్మెల్యే తాతయ్య

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : వరద ఉధృతికి బూదవాడ, రెడ్డి నాయక్‌తండాల్లో అంతర్గత రహదారులు మరియు బూదవాడ మరియు ఆర్ఎన్ తండా మధ్య నిర్మించిన బ్రిడ్జి కోతకు గురైన రహదారులను సంబంధిత అధికారులు మరియు నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం పరిశీలించారు. అత్యంత ప్రాధాన్యత గల ఈ రోడ్డు ద్వారా బూదవాడ, రెడ్యా నాయక్ తండ, అన్నవరం, బలుసుపాడు వెళ్ళుటకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ చొరవతో అల్ట్రాటెక్ వారి సౌజన్యంతో తాత్కాలిక మరమ్మతులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, యానాల గోపీచంద్, గద్దం హుస్సేన్,పొట్టపొంగు బాబురావు, సీలం లక్ష్మయ్య,మైల రమణారెడ్డి, బాలాజీ, పటాపంచుల తిరపారావు,బుజ్జి బాబు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధితులకు నిత్యావసరాలు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ముంపుకు గురైన మండలంలోని బూదవాడ తండా మరియు రెడ్యా నాయక్ తండా వాసులకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ విభాగం ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ చక్రి నాయక్, జగ్గయ్యపేట సబ్ రిజిస్టర్ జటావత్ బాలాజీ నాయక్ చేతులమీదుగా పంపిణీ చేశారు. వరద ముంపునకు గురైన గ్రామ వాసులకు తమ వంతు ఆర్థిక సాయంగా రూ.50 వేలను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు జటావత్ రాంబాబు నాయక్ విరాళం, బంజారా వాసుల శ్రేయోభిలాషులు మరియు బంజారా ఉద్యోగులు విరాళముగా ఇచ్చిన సుమారు రెండు లక్షల రూపాయలతో నిత్యవసర వస్తువులను కొనుగోలు చేసి వరద ముంపు బాధితులకు అందజేశారు.

వరద బాధితులకు ఒకరోజు భోజనం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వింజనంపాడు గ్రామంలో వరద బాధిత పునరావాస కేంద్రంలో సుమారు 150 మంది బాధితులకు మోపర్రు ఎంపీటీసీ సభ్యురాలు మద్దాల జ్యోతి తన సొంత నిధులు వెచ్చించి ఒక భోజనం ఏర్పాటు చేయించి వడ్డించినట్లు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దాల అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అవాంఛనీయ ఘటనలు లేకుండా జాగ్రత్త వహించాలి : డీఎస్పీ మురళీధర్

విశాలాంధ్ర-చల్లపల్లి : గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టే ఊరేగింపు సమయంలో అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం ఇవ్వవద్దని అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ సూచించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు పోలీసులు తెలిపిన నిబంధనలు పాటించాలనీ, ఊరేగింపు సమయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. సమావేశంలో చల్లపల్లి సీఐ కె.ఈశ్వర రావు, ఎస్ఐలు పివిస్సి,సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, ప్రత్యాప్రెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితులకు ఏపీయూడబ్ల్యూజే భోజనం

విశాలాంధ్ర-హనుమాన్ జంక్షన్ : బాపులపాడు మండలం రంగయ్యప్పారావుపేటలోని వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆదేశాల మేరకు గ్రామంలోని వరద బాధితులకు గత ఎనిమిది రోజులుగా దాతల సహకారంతో భోజనం అందిస్తున్నారు. ఏ.పి. యు.డబ్యూ.జె జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ స్వంత నిధులతో గ్రామంలోని 200మంది వరద బాధితులకు మంగళవారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించారు. రంగయ్య అప్పారావు పేట గ్రామం లో బాధితులకు యూనియన్ సభ్యులతో కలిసి భోజనాన్ని వడ్డించిన సర్పంచ్ కాకొల్లు అన్నామణి మాట్లాడుతూ జర్నలిస్ట్ లు సమాజసేవలో పలు పంచుకోవటం అభినందనీయమన్నారు. తమ గ్రామం లోని బాధితులకు ఆహారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాజశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ గారి స్ఫూర్తితో, వరద బాధితులకు మనవంతు సాయం చేయాలనే తలంపుతో ఈ గ్రామంలో బాధితులకు ఆహారం అందించినట్లు చెప్పారు. సేవా కార్యక్రమాల్లో ఏ.పి. యు.డబ్యూ.జె ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు అట్లూరి రాజశేఖర్, ధనియాల అప్పారావు, గోవాడ సునీల్ కుమార్, అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, వల్లపు అంకమ్మ బాబు, రామకృష్ణ, పరుచూరి రామకృష్ణ, ఉప సర్పంచ్ మల్లీ బోయిన శ్రీనివాసరావు, లింగం శ్రీధర్, ధోనె అశోక్, కాకొల్లు శేఖర్, కాకులపాడు విఆర్ఓ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు

గోపాలరావు మృతికి సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సీనియర్ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, ప్రజానాట్యమండలి కళాకారుడు కామ్రేడ్ పంచదార్ల గోపాలరావు (75) ఆకస్మికంగా మృతి చెందారు. ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. కామ్రేడ్ తమ్మిన పోతరాజు స్ఫూర్తితో నాడు యువజన సమైక్య కార్యకర్తగా పార్టీలోచేరి పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో చురుకువైన పాత్ర వహించారు. పాతబస్తీలోని బ్రాహ్మణ వీధిలో నివాసముండే గోపాలరావు నాటి ప్రజానాట్యమండలి నాయకులు ముదిలి పురుషోత్తం పాత్రుడు శిష్యరికంలో ప్రజానాట్యమండలిలో చురుకైన పాత్ర వహించారు. అనంతర కాలంలో భవానిపురం పి.ఆర్.కే. బిల్డింగ్ ప్రాంతంలో పార్టీ నాయకత్వంలో ఇచ్చిన ఇళ్లలో తాను కూడా నివాసం ఏర్పాటు చేసుకుని భవానిపురం ప్రాంతం పార్టీలో చురుకైన పాత్ర వహిస్తూ, ఒకటో డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం ఈ ఇళ్లను కబేలా సెంటర్లో నగరపాలక సంస్థ తరలించటంతో భగత్‌సింగ్‌నగర్ ప్రాంత అభివృద్ధికి పార్టీ నిర్వహించిన కార్యక్రమాల లో తన వంతు కృషి చేశారు. గోపాలరావు మరణవార్త తెలియగానే సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మృతదేహంపై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో సీపీఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని, సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, కొట్టు రమణారావు, పంచదార్ల దుర్గాంబ, మహిళా సమాఖ్య నాయకులు పల్లా దుర్గాంబ, డి.రమణమ్మ, సిహెచ్. పార్వతి, అందిమాని నాగమణి, పి.తవుడమ్మ,పార్టీ నాయకులు టి. పూర్ణయ్య, జి. సింహాచలం. తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

మైలవరంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి

విశాలాంధ్ర-మైలవరం: భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం రైతాంగ సాయధ పోరాటం నిర్వహించిన వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 39వ వర్ధంతి మంగళవారం నూజివీడురోడ్‌లోని ఆటోస్టాండ్‌వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ రజక సంఘం నాయకులు డి వీరభద్రరావు అధ్యక్షత వహించగా, ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు బుద్ధవరపు వెంకటరావు పాల్గొని ప్రసంగించారు. తొలుత చిట్యాల (చాకలి) ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ప్రతి ఒక్కరూ ఐలమ్మ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. మైలవరం నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షులు తాళ్లూరి శేషగిరిరావు బీనియోజవర్గ రజక సంఘం నాయకులు బుద్ధవరపు గోపాలరావు ప్రసంగిస్తూ నివాళులర్పించారు .ఆటో యూనియన్ నాయకులు శీను, జోజి తదితరులులి కూడా పాల్గొన్నారు.

కాజలో గుడిసెలు దగ్ధం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కాజలో మంగళవారం మధ్యాహ్నం ఎస్టీలకు చెందిన ఆరు పూరిగుడిసెలు ప్రమాదవశాత్తూ కాలిపోయాయి. తిరువీధుల వెంకటేశ్వర్లు, తిరువీధుల పాలమ్మ, ఈగ శేషయ్య, చలం చలం రామయ్య, నాగమంత సుబ్బారావు, మచ్చా ఏసమ్మ గుడిసెలు పూర్తిగా దగ్ధమైనాయి. మొవ్వ, పామర్రు అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో బందర్ నుంచి ఫైర్ ఇంజన్ వచ్చినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. నిత్యావసర వస్తువులు దగ్ధమైనట్లు, సుమారు 2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. బియ్యం, కూరలు, నిత్యావసర వస్తువులను అధికారులు పంపిణీ చేశారు. సర్పంచ్ కొడాలి భవాని, ఉప సర్పంచ్ మందా శ్రీనివాసరెడ్డి, వైకాపా నాయకుడు మర్రివాడ బాబ్జి రెడ్డి, కృష్ణాజిల్లా చేనేత కార్మికుల సంఘ అధ్యక్షుడు, సీపీఐ పామర్రు నియోజకవర్గ ప్రత్యేక ఆహ్వానితులు కోడాటి నారాయణరావు టిడిపి నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, యార్లగడ్డ చందు తదితరులు పరిశీలించారు.

పౌష్టికాహార మాసోత్సవాలు



విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహార మాసోత్సవవేడుకలను మంగళవారం నిర్వహించారు. కూచిపూడి సెక్టార్ పరిధిలోని పెదపూడి, భట్లపెనుమర్రు కేంద్రాలలో, నిడుమోలు సెక్టార్ పరిధిలోని పెదసనగల్లు అంగన్వాడీ కేంద్రంలో ఆయా సూపర్వైజర్స్ పర్యవేక్షణలో కార్యకర్తలు నిర్వహించారు. భట్లపెనుమర్రు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ బాలసుబ్రమణ్యం కిషోర్ బాలికలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పి.బసవపూర్ణ, కే అర్జున్ కుమారి, కే ప్రమీల రాణి, కే సుజాతలతోపాటు మహిళా పోలీస్ సిహెచ్ నాగ దీప్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పెదసనగల్లు ఒకటవ నెంబరు కేంద్రంలో సూపర్వైజర్ అబ్దుల్ సలీ మున్నీసా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి గర్భిణీలకు బాలింతలకు పలు సూచనలు ఇచ్చారు.

స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం పట్టు వీడాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : విశాఖస్టీల్ ప్లాంట్ పరిరక్షణకై అందరం కలిసికట్టుగా పోరాడాలని ఏఐటీయూసీ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ప్రైవేటీకరణను ఆపాలని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని పరిరక్షించాలని మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర అఖిలపక్ష, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాట సమితి ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన రాస్తారోకోకు మద్దతుగా కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం స్థానిక రేవతి సెంటర్లో రాస్తారకు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్ర హక్కు నినాదం తో ఆనాడు ఎంతోమంది బలిదానంతో ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రంలోప్రభుత్వం బడా బాబులకు కట్టపెట్టాలని చూడడం చాలా దారుణమని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కావాలని ఉక్కు ఫ్యాక్టరీని కార్పొరేట్ సంస్థలకు దారా రక్తం చేసేందుకే ఉక్కు ఫ్యాక్టరికి గన్నులు ఏర్పాటు చేయలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎంతో కాలం నుంచి ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు చేస్తున్నప్పటికీ కేంద్రం మొండి వైఖరి విడనాడటం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు, ఆర్టీసీ కార్గో యూనియన్ నాయకులు జి దుర్గారావు, తురక లక్ష్మయ్య, సిఐటియు నాయకులు బోరా సుబ్రహ్మణ్యం, సిహెచ్ జయరావు, మాదాల వెంకటేశ్వరరావు, ఏ ఐ ఎఫ్ టి యు న్యూ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు'

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, సోమవారం విస్సన్నపేటలో కార్మి కులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎం.త్యాగరాజు మాట్లాడుతూ, ప్రాణాలు అర్పించి, సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. గత వెయ్యి రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించకపోవటం దారుణమని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలకు కర్మాగారాన్ని అప్పగించడాన్ని ప్రభుత్వం విరమించుకోకుంటే కార్మికసంఘాలు దేశవ్యాప్తంగా ఆందోళన చేసేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు. స్థానిక మెయిన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పి.శ్రీనివాసరావు, డి.వెంకటేశ్వర్రావు, జె.దానయ్య తదితరులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్,ఐ ఫోన్ చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైల్వేస్టేషన్ లో తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి నుండి ఒక ల్యాప్‌టాప్,ఐ ఫోన్ స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు జీఆర్‌పి సిఐ జెవి.రమణ,ఆర్.పి.ఎఫ్ సీఐ ఫతే అలీ బేగ్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రైల్వే డిఎస్పీ రతన్‌రాజు ఆదేశాల రైల్స, రైల్వేస్టేషన్‌లలో జీఆర్‌పి,ఆర్.పి.ఎఫ్ సిబ్బంది సమన్వయంతో నిత్యం తనిఖిలు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం జి.ఆర్.పి,ఆర్పీఎఫ్ ఎస్ఐ నాయక్,దిలీప్ నేతృత్వంలో ప్రత్యేక టీం రైల్వేస్టేషన్‌లో తనిఖిలు చేస్తుండగా 10 నెంబర్ ప్లాట్‌ఫామ్ వద్ద గుంటూరు జిల్లాలోని వెనిజెండ్లకు చెందిన మూల్పూరి ఫణీంద్రరెడ్డి అనుమానస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకుని బ్యాగ్‌లను తనిఖీ చేయగా ఒక ల్యాప్‌టాప్,ఐ ఫోన్ ట్యాబ్ ఉన్నాయి. వాటి విలువ రూ.150000 చోరీ చేసినట్లు అంగీకరించటంతో నిందుతుడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు వారు తెలిపారు.

ముంపులోనే వరి పొలాలు

విశాలాంధ్ర-ఉయ్యూరు : వరద నుంచి పంట పొలాలు బయటపడుతున్నాయి. ఉయ్యూరు మండలంలో బుడమేరు పర్యవాహక ప్రాంతం నుంచి కొంత మేర పంట నష్టం వాటిల్లింది. సుమారు రెండు వేల ఎకరాల పైగా వరద ముంపునకు గురయ్యాయి. కౌలు రైతులు ఎక్కువగా వరి సాగు చేసి అధిక పెట్టుబడులు పెట్టి పూర్తిగా నష్టపోయినట్లు వాపోతున్నారు. రైవస్ కాలువ అనుబంధంగా ఉండే పంట కాలువలకు నీరు ఉధృతంగా ప్రవహించడంతో పొంగి పంట ముంపునకు గురయ్యాయి. కలువపాముల, కాటూరు, ముదునూరు వంటి గ్రామాల్లో పంట నష్టం ఎక్కువగా వాటిల్లినట్లు అధికారులు గుర్తించారు.

కమ్యూనిస్టు 'గాంధీ' గోపాలరావు మృతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహాత్మా గాంధీ వేషధారుడు కామ్రేడ్ పంచదారల గోపాలరావు ఇక మన మధ్య లేరు.. కమ్యూనిస్టు పార్టీ సీనియర్ సభ్యుడిగా ప్రజానాట్యమండలి కళాకారుడుగా తమ్మిన పోతరాజు ఆదర్శాల అడుగుజాడల్లో నడిచి విజయవాడ వన్ టౌన్ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడంలో తన వంతు కృషి చేశారు ముఖ్యంగా ప్రజానాట్యమండలి కళాకారుడుగా ఎన్నో కళారూపాలను ప్రదర్శించి ప్రజల మన్ననలను పొందారు. ప్రజానాట్యమండలి జాతీయ మహాసభల్లో ఎన్నో ప్రదర్శనలో గాంధీ వేషధారుడుగా నటించి శభాష్ అనిపించుకున్నారు ప్రజానాట్యమండలి కి ఆయన లేని లోటు తీరనిది ఆయనకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఎన్టీఆర్ జిల్లా మరియు నగర ప్రజానాట్యమండలి వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు పంచదారల గోపాలరావు భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన వారు ప్రజానాట్యమండలి ఇంచార్జ్ లంక దుర్గారావు జిల్లా కార్యదర్శి జేయం. శర్మ, నగర శాఖ అధ్యక్షులు ఎస్.కె నజీర్, కార్యదర్శి దోనెపూడి సూరిబాబు ,గొల్లపల్లి జానీ, దాసరి రంగారావు, లంక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ రాయి చోరీపై విచారణ చేయండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: పుట్రేల శివారు జానలగడ్డ గ్రామంలోని ముత్యాలమ్మ రాయి చోరీ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టాలని తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు సోమవారం విస్సన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నేరుగా ఆయన విస్సన్నపేట పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని, అక్కడికక్కడే లిఖితపూర్వకంగా ఫిర్యాదు రాసి, ఎస్ఐ రామకృష్ణకు అందజేశారు. సత్వరం విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

అప్రమత్తంగా ఉండాలి : రైల్వేజీఎం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : అధికారులు, సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ రాకపోకలకు, ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ సూచించారు. మంగళవారం ఆయన ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు వచ్చిన వరదపోటుకు గురైన రైల్వే ప్రాంతాలను రాయనపాడు స్టేషన్, కృష్ణా వంతెన, విజయవాడ-తేల్రప్రోలు వంటి కీలక ప్రదేశాలను విస్తృత తనిఖీలు నిర్వహించారు. కృష్ణా నదిపై ఉన్న రైల్వే బ్రిడ్జి వద్ద భద్రతా చర్యలను పరిశీలించారు.అక్కడ వచ్చిన వరద వలన బ్రిడ్జి భద్రతతో పాటు భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైడ్-బేస్ట్ స్లీపర్‌ల కోసం సాగే రైల్ క్లిప్ ఇన్‌సర్టింగ్ టూల్, తుప్పు పట్టకుండా ఉండేలా గిర్డర్ బ్రిడ్జ్‌లకు ప్రొటెక్టివ్ గార్డ్‌లు,యాంటీ క్రీప్ పరికరం వంటి కొత్త పరికరాలను పరిశీలించారు.అనంతరం విజయవాడ-తేల్రప్రోలు సెక్షన్ వెనుక విండో తనిఖీ నిర్వహించారు. అనంతరం విజయవాడ-కాజీపేట మధ్య ట్రిప్లింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈయన వెంట డిఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్, ఏడిఆర్ఎం(శ్రీనివాసరావు కొండా(ఆపరేషన్స్) డి.ఈఎన్-కోఆర్డినేషన్ పి.వరుణ్‌బాబు,ఇతర అధికారులు ఉన్నారు.

డ్రైనేజీ శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు

విశాలాంధ్ర-ఘంటసాల: ముంపు ప్రభావిత గ్రామాల్లో డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డ్రైనేజీ శాఖ ఉన్నత అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు. మంగళవారం ఆయన ఘంటసాల మండలం లంకపల్లి, పూషడం రోడ్డు, యండకుదురు, జీలగలగండి, చల్లపల్లి మండలం మాజేరుల్లో ముంపు బారిన పడిన పంట పొలాలు పరిశీలించారు. అయినంపూడి డ్రైనేజీని వంతెనపై నుంచి పరిశీలించి రైతులతో మాట్లాడారు. యండకుదురు వద్ద అయినంపూడి డ్రైనేజీలో కలిసే లంకపల్లి డ్రైనేజీలో ముంపు మళ్లింపు కోసం రైతులు తూములు వేయించుకుంటున్న పనులను పరిశీలించారు. అయినంపూడి డ్రైనేజీ, లంకపల్లి డ్రైనేజీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. జీలగలగండి వద్ద కిక్కిస పెరిగి సమస్యగా మారిన డ్రైనేజీ పరిశీలించారు. ఈ డ్రైనేజీ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బీ.విజయ్ ప్రసాద్, ఏవో కే మురళీకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, ప్రధాన కార్యదర్శి పరిశే చలపతి, పరుచూరి సుభాష్ చంద్రబోస్, మిక్కిలినేని మధు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, యండకుదురు సర్పంచ్ ముళ్లపూడి పట్టాభి రామయ్య, పూషడం సర్పంచ్ అంకం మారుతీరావు, ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా, మాజీ ఎంపీటీసీ గువ్వాబత్తిన నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ యార్లగడ్డ శివరావు, జనసేన నాయకులు నాగార్జున, పంచాయతీ ఈఓ యక్కటి సుబ్రహ్మణ్యం, వీఆర్ఓ రవికుమార్, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్, మిలన్ ఉన్ నబి ఉత్సవాలు చేసుకోవాలి

విశాలాంధ్ర, మచిలీపట్నం : ప్రశాంతమైన వాతావరణం లో అల్లర్లకు ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను, మిలాద్ ఉన్ నబి పండుగలను ప్రజలు విజయవంతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని బందరు డిఎస్పి ఎండి. అబ్దుల్ సుభాన్ అన్నారు. మంగళవారం మచిలీపట్నం పట్టణంలో గల ఆర్.పేట, ఇనుకుదురు, చిలకలపూడి, బందరు రూరల్ మండలంలో గల గణేష్ ఉత్సవ కమిటీ , మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకొను ఉత్సవ కమిటీదే పూర్తి బాధ్యత, అలాగే డీజే లకు అనుమతి లేదని ఆయన అన్నారు. రాత్రి 10.00 గం ల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని,మండపం లో హుండీలు, విలువైన వస్తువులు పెట్టుకున్న ఏడల వాటి పూర్తి బాధ్యత కమిటీ వారే తీసుకోవాలని ఆయన అన్నారు. ఇతర మతాల వారికి గానీ వారి ప్రార్థన మందిరాలు కి గానీ ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, డ్యాన్సులు, కొజ్జా మేళములు వంటివి జరిపినట్లయితే కారకులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడునని డీఎస్పీ హెచ్చరించారు. ఊరేగింపు సమయంలో, నిమజ్జనం చెయ్యడానికి వెళ్ళు సమయంలో మద్యం వంటివి సేవించడం, శాంతి భద్రతలు కి భంగం కలిగించడం వంటివి చెయ్యరాదు. అటువంటి వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో చిలకలపూడి, ఇనకుదురు ఆర్ పేట సిఐలు షేక్. నబీ, పరమేశ్వర్, కె.యేసుబాబు, ఎస్సైలు ప్రభాకర్, నాగరాజు, శ్రీనివాస్, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేలా నష్ట అంచనాల రూపకల్పన పకడ్బందీగా జరుగుతున్నాయని నష్టపోయిన రైతుకు న్యాయం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం గుడివాడ రూరల్ మండలంలోని వరద ముంపు బాధిత రైతులను ఆయన పరామర్శించారు. మండలంలోని తట్టివర్రు,రామనపూడి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పనులు సరిగ్గా చెయ్యక పోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో డ్రైనేజీ, ఇరిగేషన్ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, ఎండిఓ వెంకట రమణ, నాయకులు, రెవెన్యూ, వ్యవసాయ, ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చల్లపల్లి సర్పంచ్‌కు సన్మానం

విశాలాంధ్ర-చల్లపల్లి : దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొని, జాతీయ సెమినార్ లో కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ చేతుల మీదుగా సత్కారం పొందిన చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణ కుమారికి విజయ అకాడమీ లో మంగళవారం ఘన సన్మానం జరిగింది. ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కోటేశ్వరి, హెచ్ఎం డి.జవహర్, విద్యార్థినిలు కృష్ణకుమారిని దుస్సాలువాతో సత్కరించారు. దేశ స్థాయిలో ఎనిమిది మంది సర్పంచ్ లు ఢిల్లీ వెళ్ళగా వారిలో చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి ఒకరు కావటం ఎంతో గర్వకారణం అని సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరద బాధితులకు టీడీపీ నాయకుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కృత్తివెన్ను : విజయవాడ వరద బాధితుల సహాయార్థం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిధులు సేకరించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చెక్కు రూపంలో అందించారు. మండలంలోని గ్రామపంచాయతీ లో వారీగా నిధులు సేకరించి రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంగళవారం చెక్కు రూపంలో అందించినట్లు మండల టిడిపి అధ్యక్షుడు ఒడుగు తులసిరావు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సారధ్యంలో వరద బాధితుల కోసం నిధులు సేకరించినట్లు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కూనసాని చిన్న, చేకూరి వెంకట్రావు, యాదిరెడ్డి కొండ, పాలపర్తి ప్రకాష్, అధికార అప్పి, వాతాడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ రవికిరణ్

విశాలాంధ్ర-నందిగామ రూరల్ న్యూస్ :- గణపతి నిమజ్జనం సమయంలో అధికారుల సూచనలను తప్పక పాటించాలని ఏసీపీ రవికిరణ్ ప్రజలను కోరారు. స్థానిక సీఐ వై.వి.ఎల్ నాయుడు, తహశీల్దార్ నూతక్కి సురేష్‌బాబులతో కలిసి ఆయన మంగళవారం స్థానిక మునిటి బ్రిడ్జిపై గణేష్ నిమగ్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందిగామ సబ్ డివిజన్ పరిధిలో వినాయక నిమజ్జనాలు నిర్వహించే ప్రాంతాన్ని అధికారులు గుర్తించి, జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం

విశాలాంధ్ర-నందిగామ:- నందిగామ ఎన్ఎస్ఆర్ చారిటబుల్ సొసైటీ వరదబాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.5,116 చెక్కును ట్రస్ట్ అధ్యక్షులు ప్రకాష్ నందిరాజు, కార్యదర్శి రాజా హనుమంతరావు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కల్పన,ట్రస్టు సభ్యులు లక్ష్మి, మూర్తి, మేఘన, ఏం.సాంబశివరావు, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు..

పంట నష్టం సర్వేలో సిబ్బంది

విశాలాంధ్ర-కూచి పూడి : వర్షంలో ముంపు పాలైన వరి పైరు నష్టం అంచనాను గ్రామ వ్యవ సాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారు లు కలసి రూపొందిస్తున్నారు. ఆ నివేదికలను మొవ్వ తహసిల్దార్ కే మస్తాన్, మండల వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్ లకు అందజేయనున్నట్లు సమాచారం!

అవిరిపూడి పంచాయతీకి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-కూచిపూడి : వర్షాలకు పంట నష్టం పోయిన అవిరు పూడి గ్రామ పంచాయతీకి రూ.లక్షను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సోమవారం అవినిగడ్డలో అందుకొన్నారు. కార్యదర్శి ఆలూరుశిరీష, జనసేన పార్టీ నాయకుడు ఏనుగు వెంకటరత్నం లకు ఆయన అందజేశారు.

రైల్వే బాధిత కుటుంబాలకు నిత్యవసరాలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నగరంలో సంభవించిన వరదలు వలన ప్రతి ఒక్కరు తీవ్రస్థాయిలో నష్టపోయారు. వారిని ఆదుకోవటంలో తాము కుడా ముందుంటామని దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థ (ఎస్సీఆర్ డబ్ల్యూడబ్ల్యూఓ) అధ్యక్షురాలు డాక్టర్ వర్షా పాటిల్ తెలిపారు.మంగళవారం వించిపేట రైల్వే కాలనీలోని వరద బాధిత కుటుంబాలకు తమవంతు సహాయం సొంత నిధులతో కొనుగోలు చేసిన వస్తువులు అందజేశారు. బృందం సభ్యులతో కలసి రైల్వే కాలనీని సందర్శించి బాధిత కుటుంబాలకు ఆహార పదార్థాలు,అవసరమైన సామాగ్రితో పాటు కిరాణా సామాగ్రిని అందజేసింది. బాధితులు తిరిగి వారి జీవితాలను పునర్నిర్మించడంలో తాము అండగా ఉంటూ సహాయం చేస్తామన్నారు. తాము గతంలో కుడా వివిధ సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా నిర్వహించామన్నారు. సమాజానికి సేవ చేయడంలో తాము అంకితభావంతో సభ్యులందరూ చొరవ చూపుతున్నారు. అనంతరం ప్రతి కుటుంబానికి సభ్యులందరూ కిరాణా సరుకులు పంపిణీ చేశారు.

ఆత్మస్థైర్యంతో నడవాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : చిన్న చిన్న సమస్యలకు క్రుంగిపోయి ఆత్మ హత్యలు చేసుకోవడం సరి కాదని ప్రముఖ సైకాలజిస్ట్ అనుమకొండ అనంత్ అన్నారు. మంగళవారం స్థానిక లేడీ యాంప్టిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్, జిల్లా మానసిక ఆరోగ్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మ హత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజం లో యువత ఎక్కువ ఆత్మ హత్యలు కు పాల్పడుతున్నారని దానిని నివారణకు మీలో మీ జీవితం లో మార్పు రావాలి అని, ప్రతి విషయం అనుకూలంగా మలచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ వి. సుందర లక్ష్మి మాట్లాడుతు విద్యార్థులు చదువు విషయం లో కానీ, పరీక్ష ల సమయం లో ఒత్తిడి కి గురికావద్దని అన్నారు. ఇప్పటికే మన ఇంటర్మీడియట్ విద్య లో మానసిక ఒత్తిడి పై అధ్యాపకులు ద్వారా విద్యార్థుల కు ప్రతేక కార్యక్రమం లు జరుగుతున్నాయి అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు, ప్రభుత్వ వైద్యశాల నర్స్ సుకన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కామన్ యుటిలిటీ సర్వీస్ సెంటర్లను సందర్శించిన మెప్మా మిషన్ డైరెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజయవాడ వాంబే కాలనీలో ఉన్న కామన్ యుటిలిటీ సర్వీస్ సెంటర్ లను మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ మంగళవారం సందర్శించారు. వరద బాధితుల సహాయార్థం ఏర్పాటు చేసిన అర్బన్ కంపెనీ యాప్‌ను ఎలా వినియోగించుకోవాలో తగు సూచనలు ఇచ్చారు. వరద బాధిత ప్రాంతాలలో పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎలక్ట్రికల్ సామాను వాటి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే సిబ్బంది వచ్చి రిపేరు చేసి వెళ్ళతారని ఆయన వివరించారు.

మహానాడులో తహశీల్దార్ పర్యటన

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మహానాడు ప్రాంతంలో ఇళ్ళు వరద ముంపునకు గురి అయ్యాయని తాడేపల్లి తహశీల్దార్ డి.సీతారామయ్య అన్నారు. మంగళవారం మహానాడు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు ప్రాంతంలో భారీ వరదల వలన ఇళ్లల్లోకి నీరు చేరి వస్తువులు మునిగిపోయాయని, వరద బాధితులకు ఎన్యూమరేషన్ చేయడం జరుగుతోందని అన్నారు. వరద బాధితులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇంకా 688 మందికి ఇవ్వాల్సి ఉందని వారిని గుర్తించినట్లు తెలిపారు. ఇళ్ళు, షాపులు, వస్తువులు పాడైపోయి నష్టపోయిన వాటిపై 50 బృందాలు ఏర్పాటు చేసినట్లు, వారు గత మూడు రోజుల నుంచి ఎన్యూమరేషన్ చేస్తున్నారని, నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎన్.సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ నానో టెక్నాలజీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ నానో టెక్నాలజీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విభాగాధిపతి ఆచార్య వి.రవి కుమార్ తెలిపారు. 3వ విడత వెబ్ ఆప్షన్లు, రిజిస్ట్రేషన్ కోసం www.OAMDC.AP.GOV.INలో ఈ నెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియేట్ ఎంపీసీ/బైపీసీ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ కోర్సుకు అర్హులుగా నిర్ణయించారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, హాస్టల్, లైబ్రరీ సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. వివరాలకు 9491549853, 9966119781 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఐలమ్మకు బీసీ నాయకులు నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, సమసమాజ స్థాపన కోసం జీవితాంతం పోరాడిన వీర వనిత చిట్యాల(చాకలి) ఐలమ్మ అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మంగళగిరిలో గల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేసన మాట్లాడుతూ పేదలు-బడుగుల పక్షాన ఆనాటి జాగీర్దార్ల అరాచకాలకు, భూస్వామ్య పెతందార్ల వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, ప్రజల్లో సంఘ చైతన్యం నింపి, వీర తెలంగాణ విప్లవ సాయుధ పోరాటంలో పాల్గొని, లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచ దంలో కీలక భాగ స్వామి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర యువజన కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పాల రాజ్ కిరణ్, జిల్లా మహిళా కన్వీనర్ కాగితాల స్వాతి గౌడ్, గుంటూరు నగర అధ్యక్షులు కొమ్మకుల విజయ భాస్కర్, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాస్, కన్వీనర్ బొడ్డేటి రమేష్, ఉప్పాల గోపి, సతీష్, దానా గౌడ్ పవన్, మణి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విజ్ఞాన్ విద్యార్థుల సర్వే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విజయవాడలోని వరద ప్రాంతాల్లో వరుసగా నాలుగవ రోజు వరద సహాయక సర్వేలో పాల్గొన్నారని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 300 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఐదు గ్రూపులుగా విడిపోయి విజయవాడ నగరంలోని వాంబే కాలనీ రోడ్, శాంతినగర్, డిస్నీ లాండ్ రోడ్, పైపుల్ రోడ్, అజిత్ సింగ్ నగర్, అంబేద్కర్ ఇన్నర్ రింగ్ రోడ్, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్, ఫైర్ స్టేషన్ రోడ్, సుందరయ్య నగర్, తోట వారి వీధి, సింగ్ నగర్, వడ్డెర కాలనీ, పిఎన్టి నగర్ కాలనీలో ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ కార్యక్రమాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అనే విషయాలపై సర్వే నిర్వహించి ప్రభుత్వం అందించిన గూగుల్ లింక్‌లో అప్‌డేట్ చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి లారీల్లో వచ్చిన ఆహార పదార్థాలను ట్రాక్టర్స్ లోకి అన్ లోడింగ్ చేయించి సమీప ప్రాంతాల్లోని ప్రజలకు అందించడంలో సహాయపడ్డారని తెలియజేశారు.

బాధితులకు నిత్యవసరాలు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విజయవాడ వరద బాధితులను ఆదుకోవటం కోసం ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపుతో దాతలు పెద్దఎత్తున ముందుకు వచ్చారు. నిత్యవసరాలు, దుప్పట్లు, చీరలు దాతలు ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ఒక్క పిలుపుతో పశ్చిమ నియోజకవర్గంలోని దాతలు పెద్ద ఎత్తున ముందు కు రావటం అభినందనీయమని తెలిపారు. 15 లక్షల రూపాయల నిత్యావసరాలను, దాదాపు 2000 కుటుంబా లకు అందేటట్లు బుధవారం విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో పంపిణీ చేస్తారని తెలిపారు. ముత్తినేని రాజేష్, ములక సత్య వాణి రెడ్డి, మాదాల శైలజ, ఉప్పుటూరి శ్రీనివాసరావు, రత్న, మానం పద్మ, శ్రీరామ్ బాబు, నేపాకా పద్మ, పేరం అనిత తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా సీతారామయ్య బాధ్యతలు

విశాలాంధ్ర-తాడేపల్లి : నూతన తహశీల్దార్‌గా డి.సీతారామయ్య మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో బాపట్ల కోఆర్డినేషన్ డిపార్ట్మెంట్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేసి అనంతరం అక్కడ నుంచి బదిలీపై తాడేపల్లి విచ్చేశారు. సీతారామయ్య ప్రకాశం జిల్లా ఆవులమంద స్వగ్రామ నివాసి. అంతకుముందు గిద్దలూరు, కందుకూరు, అద్దంకి, సత్తెనపల్లి తదితర ప్రాంతాల్లో విధి నిర్వహణ చేశారు.

వరద సహాయక చర్యల్లో వైసీపీ నాయకులెక్కడా?: డొక్కా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బుడమేరు వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం, స్వచ్ఛంద సంస్థలు, తోటి ప్రజలు సహాయక చర్యలు విస్తృతంగా చేస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్, వైసీపీ నేతలు ఎక్కడ కనిపించడం లేదని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ విమర్శించారు. అరండల్‌పేటలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు సహాయం చేయకపోగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయక చర్యలను విమర్శించేందుకు జగన్ వచ్చి వెళ్ళాడని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ధ్వంసం కేసులో విచారణ ఖైదీగా జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించేందుకు బుధవారం జగన్ వస్తున్నట్లు తెలిసిందని, ముఖ్యమంత్రింతగా వైసీపీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న జగన్ టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడాన్ని ఇంతవరకు ఖండించలేదని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు పాలకాయల వెంకట్, బీసీ నాయకులు కోటిపల్లి వంశీ యాదవ్ పాల్గొన్నారు.

LOSS OF PASSPORT

I, **SREENIVASA REDDY GANGADASU** S/o. **SIVA BRAHMA REDDY**, R/o. Door No. 1-123, Takkellapadu Village, Phirangipuram Mandal, Guntur District - 522438, A.P. I lost my **Passport No. E2319876** (Issued - Hyderabad on 31-05-2002) while I was shifting my house on **05-07-2024**. If anybody found please inform me through the above said address.

బాధితులకు కేఎల్‌పీ పాఠశాల వితరణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక జె.కె.సి. కళాశాల రోడ్డులోని డా.కె.ఎల్.పి పాఠశాలలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి విరాళాలు అందజేయటానికి సంకల్పించారు. ఇందులో భాగంగా డా.కె.ఎల్.పి. పాఠశాల యాజమాన్యం రూ.2 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వెలగపూడి సచివాలయంలో మంగళవారం అందజేసినట్లు పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.కె.కృష్ణ ప్రసాద్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు అందజేసిన రూ. 1,15,000లతో పాటు ఉపాధ్యాయులు తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందజేసినట్లు డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ జి.రత్తయ్యగారు తెలుపుతూ విద్యార్థులలో సేవాభావం, సేవాతత్పరత కలుగజేయటానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాప కులు డా. కె.బసవపున్నయ్యగారు, నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెయిల్ అవుట్‌కు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో నిలిచిన నీటిని బెయిల్ అవుట్‌కి అధిక ప్రాధాన్యతగా అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని వరద సహాయ చర్యల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి కె.కన్నబాబు తెలిపారు. గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పర్యవేక్షణలో ఉన్న 62వ డివిజన్ లోతట్టు ప్రాంతాల్లో జెట్టింగ్ ఇంజిన్ల ద్వారా నీటిని బెయిల్ అవుట్ చేస్తున్న ప్రాంతాలను ప్రత్యేక అధికారి మంగళవారం పరిశీలించారు. తొలుత కన్నబా బుకు డివిజన్‌లో వరద ప్రభావిత ప్రాంతాలు, నీట మునిగిన ప్రాంతాల్లో బెయిల్ అవుట్ చేయడానికి ఏర్పాటు చేసిన ఆయిల్ ఇంజిన్లు, చేపడుతున్న పారిశుధ్య పనుల వివరాలను డివిజన్ పర్యవేక్షణ అధికారి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు వివరించారు.

వరద బాధితులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-పెదకాకాని : గత వారం రోజులు అల్పపీడనం ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా నిరాశ్రయులైన వారికి నంబూరు రెయిన్ ట్రీ పార్క్ దాతల సహాయ, సహకారంతో మంగళవారం తహశీల్దార్ కృష్ణకాంత్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. దర్గా ప్రాంతం, వడ్డెర కాలనీ, నంబూరు యానాది కాలనీలలోని నిరాశ్రయులైన వారికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాతలు ఎన్.హరికృష్ణ, పూర్ణచంద్రరావు, వీరయ్య చౌదరి, సుదర్శన్‌రావు, వాసు, మండల టీడీపీ అధ్యక్షులు మురళీకృష్ణ, మల్లికార్జున్ రావు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళిత మెడికల్ విద్యార్థి దత్తత అభినందనీయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దళిత పేద మెడికల్ విద్యార్థినిని దత్తత తీసుకోవడం అభినందనీయమని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. స్థానిక గోరంట్ల శివారు మల్లిఖార్జునపురం కాలనీలో మంగళ వారం శ్రీ విఘ్నేశ్వర టవర్స్‌లో శ్రేయోభిలాషి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నారా జోషి ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ గోరంట్ల గ్రామానికి చెందిన దళిత విద్యార్థిని బిరుదు హాదస్సాకు కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీలో సీటు రావటం, ఆ విద్యార్థిని ఆర్థిక ఇబ్బందులు తెలుసుకుని నారా జోషి, అనుపమ దంపతులు ఆ విద్యార్థిని మెడిసిన్ పూర్తి అయ్యేంత వరకు ఫీజులతో పాటు అన్ని ఖర్చులు భరిస్తామని హామీ ఇవ్వటం అభినందనీయమని ఆయన కొనియాడారు. సమాజంలో పేదలను ఆదుకోవటం కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థిని చదువు కోసం మొదటి విడతగా రూ.29వేలు చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నూకవరపు బాలాజీ, సంస్థ సభ్యులు ఎస్ఎన్ మీరా, ఎస్.కృష్ణారావు, తాళ్ళ సురేష్, మాధవరెడ్డి, యలవర్తి అప్పాజీ, వసిరెడ్డి కోటేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు, వెంకటరావు, ధనుంజయరావు, శివరామ స్వామి, వందనాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

SBFC

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్‌గుర్తింపుసంఖ్య:యు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 20 సెప్టెంబరు, 2024 - ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో** వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎక్కౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎక్కౌంట్లకు చెందినవి.

ఒంగోలు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, ఎఆర్ఎన్ కాంప్లెక్స్, రెండవ అంతస్తు, కమర్షియల్ బిల్డింగ్ నెం: 37-1-169, రెండవ కర్నూలు రోడ్డు, సరోజ్ మయూరి థియేటర్ పక్కన, కేబి రెసిడెన్సీ ఎదుట, ఒంగోలు, ఏపీ-523002. AP00291080,AP00556907

రాజమండ్రి బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.6-3-1, 1వ అంతస్తు, చల్లపల్లివారి వీధి, టి-నగర్, రాజమండ్రి అర్బన్, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్-533101 AP00486099, AP00487224, AP00503011, AP00503658, AP00512531, AP00538677

గుంటూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.6-10-27, 0/1, శ్రీ నిలయం, 2వ అంతస్తు, స్వగృహ ఫుడ్స్ ఎదుట, అరండల్‌పేట్, గుంటూరు. AP00312505,AP00587973,AP00603623

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ కలిగియున్నది.

లీలావతి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన నాయకులు ఎన్.శ్రీనివాసరావు, వీర మహిళలు, నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రైల్వే స్టేషన్‌లో మొక్కలు నాటారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుల విగ్రహాల నిమజ్జనం

విశాలాంధ్ర-దుర్గి : గణనాథుల నిమజ్జన కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగింది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రావిచెట్టు వద్ద, వాసవీ కళ్యాణ మండపం వద్ద, గాంధీ బొమ్మ వద్ద, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యాన గ్రోమోర్ ఎదురు బజారులో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో డీజేలు, డప్పు వాయిద్యాలతో యువకులు ఉల్లాసంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. వాసవీ మండపంలో విఘ్నేశ్వరుడు చేతిలోని లడ్డూ ప్రసాదంకు పాట నిర్వహించగా పల్లె ప్రసాద్ రూ.35 వేలు హెచ్చు పాట పాడి దక్కించుకున్నారు. అడిగొప్పల సమీపంలోని సాగర్ కుడి కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య, ముదిరాజ్ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ వర్ధంతి

విశాలాంధ్ర-మాచర్ల : స్వాతంత్ర్య సమరయోధురాలు, వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని చాకలి ఐలమ్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మన్నెం పాండురంగారావు ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ముందుగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాండురంగారావు మాట్లాడుతూ పెత్తందారులైన రజాకార్లను ఎదిరించిన వీరనారి ఐలమ్మ పోరాటం నేటితరానికి ప్రేరణ కలగాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, డీటీ శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది కేలం శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ఒరుగంటి చెన్నకేశవరావు, డాక్టర్ సైదులు, ఏచూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల వినాయక విగ్రహం ఏర్పాటు

విశాలాంధ్ర-వినుకొండ: కొత్తపేట బాలమ్మ బజార్‌లో బాల వినాయక విగ్ర హం ఏర్పాటు చేశారు. 36 మంది బాలికలతో భారత నాట్యం కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహిం చారు. మహిళా భక్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం చిన్నపిల్లల నిర్వహించిన భరతనాట్యం భక్తులను ఆకట్టుకున్నాయి. విగ్రహ దాత అన్నయ్య ఆళ్ల మన్నయ్య, నిర్వాహకులు ఇమ్మడిశెట్టి నాగేశ్వరరావు, లడ్డు దాత కిల్ల లక్ష్మణ్, వస్త్ర దాత జక్కా ఏడుకొండలు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

గర్భిణీలకు ఆకుకూరలివ్వాలి

విశాలాంధ్ర-తెనాలి : తల్లుల పోషణ మాసోత్సవం సందర్భంగా రక్తహీనత ఉన్న తల్లులు, గర్భిణులు సి విటమిన్ ఉన్న 22 రకాల ఆకుకూరలు ముఖ్యంగా మునగాకు అందించాలని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి అన్నారు. ఆమె మంగళవారం కొలకలూరు, హాఫ్‌పేటలో రక్తహీనతున్న తల్లులను కలసి ఆకుకూరలు తమ ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సునీత, డా.సుబ్బారావు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు హిమబిందు, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: తప్పుడు పనులు చేసి, ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని జేబులు నింపుకున్న వారు మాత్రమే ప్రభుత్వాన్ని చూసి భయపడుతున్నారని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ తాను 2019 ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉంటూ, ప్రజల కోసం పని చేశానని అన్నారు. తత్ఫలితంగానే 2024 ఎన్నికల్లో ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రాజాభిమానాన్ని గౌరవిస్తూ గెలిచిన రోజు నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని అరవింద బాబు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనలో గాలికి వదిలేసిన అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టిస్తున్నామని, మున్సిపల్ సిబ్బందిని, అధికారుల్ని వెంట పెట్టుకుని క్లీన్ నరసరావుపేట కోసం తపిస్తున్నా న్నారు. నియోజకవర్గంలో అక్రమ వ్యాపారాలు, దందాలు, గుట్కా, మట్కా, కల్తీ మద్యం, పేకాట, కోడి పందాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నానని అన్నారు. నరసరావుపే టలో 56 వరకు అనధికారిక లే అవుట్లు గుర్తించాం. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులు ఉప్పలపాడులో 260 ఎకరాల్లో వెంచర్ వేస్తే అందులో 46 ఎకరాలు ప్రభుత్వ భూముల్ని కలిపేశా రన్నారు. ఇలా ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూముల్ని స్వాధీనం చేసుకో వాలని అధికారుల్ని సూచించాను. కాలనీల పేరుతో కూడా ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి అమ్ముకున్నారు. అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన ఎంతటి వాడైనా ఉపేక్షించబోమని అన్నారు. అభివృద్ధికి అండగా నిలుస్తే ఎవరినైనా కలుపుకుని వెళ్తానని, అడ్డంకిగా మారిన వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కడియం కోటి సుబ్బారావు పాల్గొన్నారు.

నర్సింగ్ సిబ్బంది విధుల బహిష్కరణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : జీఓ 115 ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏరియా వైద్యశాల స్టాఫ్ నర్స్‌లు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. స్టాఫ్ నర్స్‌లను రెగ్యులర్ చేయకుండా ఏఎన్ఎంలకు పర్మి నెంట్ ఉద్యోగాలు ఇవ్వడం అన్యాయ మని నర్సింగ్ సిబ్బంది అన్నారు. కరోనా కష్టకాలంలో పనిచేసిన స్టాఫ్ నర్సులను ప్రభుత్వం పట్టించుకోవడం లేద న్నారు. 2010 తర్వాత నుంచి ఇంత వరకు రెగ్యులర్ నోటిఫికేషన్ ఇవ్వలేదని అయినా కూడా కాంట్రాక్ట్ పద్ధతిలోనే విధులు కొనసాగిస్తున్నామన్నారు. మూడున్నర ఏళ్ల నర్సింగ్ కోర్స్, 15 ఏళ్ల అనుభవం ఉన్న స్టాఫ్ నర్స్‌లను కాదని ఏఎన్ ఎంలను పర్మినెంట్ చేయడం సరికాదని, ప్రభు త్వం పునరాలోచించాలని అన్నారు. ఆరు నెలల శిక్షణ మాత్రమే ఉన్న ఏఎన్ఎంలకు శాశ్వత నియామకాలు చేపట్టే విధంగా జీఓ 115ను తీసుకు వచ్చారని విమర్శించారు. జీఓ 115ను తక్షణమే రద్దు చేసి కాంట్రా క్టు ఉద్యోగులుగా ఉన్న స్టాఫ్ నర్సు లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 12 వేల మంది స్టాఫ్ నర్స్‌లు ఉన్నారని, వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

గణేశునికి జీవీ, మక్కెన పూజలు

విశాలాంధ్ర-వినుకొండ: శాలివాహన నగర్‌లో తొమ్మిదేళ్లుగా ఏర్పాటు చేస్తున్న గణేష్ విగ్రహ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, తోలేటి గంగాధర్ శాస్త్రి విగ్రహ ప్రధాన అర్చకులుగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శాలివాహనహల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కులాలు మతాల కతీతంగా వినాయక విగ్రహం ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం పూజలు నిర్వహిస్తు న్నారని కొనియాడారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాళింగ శ్రీనివాసరావు, భక్తుల వెంకట్రావు, కాలింగ కోటేశ్వరరావు, టిడిపి యూనిట్ ఇన్చార్జి రియల్ ఎస్టేట్ జానీ, తుమ్ము వెంకట కోటమ్మ, దేవన బోయిన వెంకటేశ్వర్లు, సింగం శెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

విశాలాంధ్ర-అమరావతి : ఏడో నెల నుంచి మూడు సంవత్సరాలు వచ్చే వరకు చిన్నారులకు బాలామృతం పోషక ఆహారాన్ని ప్రతి చిన్నారి తల్లులు చిన్నారులకు అందించాలని సూపర్‌వైజర్ ఎస్‌కే పెద్ద హిమాంబి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన అమరావతిలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద చిన్నారులకు పోషక ఆహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధాన వీధిలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు జి.వసంతకుమారి, స్వర్ణభారతి, ఎస్‌కే షాహానం, ఎన్.లీలావతి, ఏ.దుర్గా, రత్నకుమారి, లక్ష్మీకుమారి, ఏ.సుభాషిని, పి.ప్రమీల రాణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చేనేత ఉపవృత్తుల వారికి సరకులు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జీవనోపాధి కోల్పోయిన చేనేత ఉపవృత్తుల వారికి క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మంగళగిరి ఆటోనగర్‌లో గల వీవర్స్‌శాల వద్ద బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీసీ ఏపీ జాయింట్ సెక్రెటరీ బి.సుజాత మాట్లాడుతూ జీవనోపాధి కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఈ సహాయం చేస్తున్నామని తెలిపారు. టీడీపీ నాయకులు పోతినేని శ్రీనివాస రావు, నందం అబద్దయ్య, దామర్ల రాజు, కె.అంకమ్మరావు, హ్యాండ్లూమ్ ఏడీ వనిజకుమారి, సీసీ ఏపీ ట్రెజరర్ డి.శైలజ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-యద్దనపూడి: మండలంలోని తిమ్మాపురం గ్రామ పరిధిలో 16వ నెంబర్ జాతీయ రహదారి పక్కనే గల విజయా కాటన్ మిల్లుల్లో దింపుతున్న 132 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తహశీల్దార్ విజయశ్రీ మంగళవారం పట్టుకున్నారు. ముందస్తు సమాచారంతో అధికారులు చేసిన ఈ దాడిలో లారీలో 132 క్వింటాళ్ల బియ్యం, 36 క్వింటాళ్ల నూకలు వున్నట్లు తెలిపారు. బియ్యాన్ని మండలంలోని సొలస గ్రామానికి చెందిన కిలారు వీరాంజనేయప్రసాద్ అక్కడికి తరలించినట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. చుట్టు పక్కల ప్రాంతాల్లో అక్రమంగా కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని మిల్లుల్లో పాలిష్ చేసి బహిరంగ మార్కెట్లో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు భావిస్తున్నారు.

విలేకరులపై వీరంగం

ఘటనా స్థలానికి వెళ్లిన విలేకరులపై ఓ వ్యక్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనుమతి లేకుండా మిల్లులోకి ఎందుకు వచ్చారంటూ మండిపడ్డాడు. తాను వీరాంజనేయప్రసాద్ బావమరిదిని అని వెల్లడించాడు. ఘటనతో మీకు సంబంధం లేదు. ఫొటోలు తీయటానికి వీల్లేదు అంటూ ఆవేశంతో ఊగిపోయాడు. అక్రమంగా తరలించిన రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకుంటే ఘటనా స్థలానికి తాము వచ్చామని విలేకరులు గట్టిగా బదులు చెప్పటంతో వెనక్కి తగ్గాడు.

దయామయుడు మహమ్మద్ ప్రవక్త

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని సాధన ఇన్స్టిట్యూట్‌లో డైరెక్టర్ ఎస్‌కే ఎం.భాషా ఆధ్వర్యంలో మంగళవారం మీలాదుల్ నబి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎంఈఓ సయ్యద్ జఫ్రుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవులంతా ఒకటేనని ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమ భావం, శాంతి భావన కలిగి ఉండాలని ప్రవక్త మహమ్మద్ బోధించారని అన్నారు. హింసకు వ్యతిరేకంగా, శాంతిని బోధిస్తూ ప్రవక్త రాళ్ల దెబ్బలు భరించారని చెప్పారు. స్త్రీలను గౌరవించాలని, మద్యపానం తదితర దురలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కవి కరిముల్లా, సాంఘిక ఉపాధ్యాయులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై షఫీకి సన్మానం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : ఎస్సై షేక్ మహమ్మద్ షఫీకి మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానం నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను టీడీపీ నేతలు అభినందించారు. ఈ సందర్భంగా నేరేటి వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి సామాన్య ప్రజలను భయాందోళనకు గురిచేసిన అరాచకశక్తులను అణచివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిరుమామిళ్ల మల్లయ్య, గంటా ధనుంజయ రావు, గుమ్మా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో ఫాగింగ్

విశాలాంధ్ర-పెదకూరపాడు : భారీ వర్షాలకు దోమ కాటుకు ప్రజలు గురి కాకుండా ఫాగింగ్ మిషన్ ద్వారా పెదకూరపాడు పుర వీధుల్లో ఫాగింగ్ చేసినట్లు సర్పంచి గుడిపూడి రాజు ఎంపీడీఓ నరసింహారావు, గ్రామ కార్యదర్శి శివకుమార్ ఆధ్వర్యంలో దోమకాటు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని చెత్తా చెదారం, పారిశుధ్య కార్మికుల వచ్చినప్పుడు బండిలో వేయాలని, ఎలాంటి అంటువ్యాధులు సోకుండా ఉంటాయన్నారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఐకు ఘన సత్కారం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: గణేష్ మిత్రమండలి సభ్యులు నిర్వహిస్తున్న 30వ గణపతి మహో త్సవ కార్యక్రమంలో మంగళవారం పట్టణ సీఐ వెంకట రావు పాల్గొన్నారు. స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం, మహా అన్నదాన కార్యక్రమాన్ని టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ వెంకటరావును గణేష్ మిత్రమండలి సభ్యులు ఘనంగా సత్కరించి ప్రసాదం అందజేశారు.

వరద బాధితులకు సహాయం

విశాలాంధ్ర-పొన్నూరు : వరద బాధితుల సహాయార్థం వెల్లటూరు దగ్గర కిష్కిందపాలెం గ్రామంలో స్వర్ణపురి కపుల్స్ పొన్నూరు, బాపూజీ హిందీ విద్యాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో బాధితులకు దుప్పట్లు, టవల్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా పంపిణీ జరిగింది. వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు బాపూజీ హిందీ విద్యాలయం ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ భవిరిశెట్టి శ్రీదేవి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ చీమకుర్తి నాగేంద్రరావు, ఆలపాటి వెంకటేశ్వర గుప్తా, జై సేన్ గుప్తా, మండల ఆర్యవైశ్య ప్రెసిడెంట్ బొలిశెట్టి రోశయ్య గుప్త, పాల్గొన్నారు.

వీధి కుక్కల నుంచి కాపాడండి

విశాలాంధ్ర-తెనాలి : వీధి కుక్కలు ప్రజలను తీవ్ర భయబ్రాంతులకు గురుచేస్తున్నాయి. పిల్లలు, పెద్దవాళ్ళు, మహిళలు ఎవరైనా ఒంటరిగా వీధిలో వెళ్తే చాలు వెంటనే వారిపైకి పెద్దగా అరుస్తూ వచ్చి కరుస్తున్నాయి. అందువలన పిల్లలు ఒంటరిగా స్కూలుకి నడచివెళ్ళిన, అలాగే వీధిలోకి ఆడుకోవడానికి వెళ్ళినప్పుడు ఏం జరుగుతుందో అని ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వాకింగ్ చేసేవారు, పేపర్‌బాయ్స్ అటుగా వెళ్ళాలంటే భయానికి గురౌతున్నారు. సాధారణంగా కుక్కకు ఆపరేషన్ చేయగానే ఆ యవ్వన శక్తి తగ్గిపోయి ప్రశాంతంగా తమ జీవనాన్ని కొనసాగిస్తాయని వెటర్నరీ డాక్టర్లు అంటుంటారు, కానీ తెనాలిలో వెంటబడే కుక్కలు ఆపరేషన్ చేసిన చెవుల ట్యాగులతో ఉన్నవే వెంటబడి తరమడం కరవడం చేస్తున్నాయి. దయచేసి మున్సిపాలిటీ వారు వెంటనే స్పందించి వీటికి పరిష్కారం చూపుతారని తెనాలి పౌరులు వేడుకుంటున్నారు.

వైభవంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్థానిక ఆర్టీసీ కాలనీ పద్మావతి నగర్ 2వ లైన్‌లో గత కొన్ని రోజులుగా పూజలందుకున్న వినాయకుడి విగ్రహ నిమజ్జన కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగింది. ప్రథమ సంవత్సరం ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో డీజేలు, డప్పు వాయిద్యాలతో యువకులు ఉల్లాసంగా పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడు లడ్డూకు వేలంపాట నిర్వహించగా రోసి రెడ్డి హెచ్చు పాట పాడి లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు జె.రఘురామిరెడ్డి, ఎన్.జనార్ధన్, జి.రోశిరెడ్డి, జె.సుబ్బారెడ్డి, ఎం.వెంకటేష్ ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహాన్ని కొలకలూరు కాలువ వద్ద నిమజ్జనం చేశారు.

మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

విశాలాంధ్ర-నాదెండ్ల: పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు నాదెండ్ల మండలంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు. ఆరోగ్య కేంద్రానికి రోజూ ఎంత మంది వైద్య సేవల నిమిత్తం వస్తున్నారు. వారికి అందిస్తున్న సేవల గురించి ఆరోగ్య కేంద్ర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్, నిర్వహిస్తున్న రిజిష్టర్లను సునిశితంగా పరిశీలించారు. తదుపరి నాదెండ్ల జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో పర్యటించి మధ్యాహ్న భోజన పథకాన్ని ఉప విద్యా శాఖాధికారి వేణుగోపాల్‌తో కలిసి పరిశీలించారు. పిల్లలకు ప్రభుత్వ నిర్దేశిత మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో ముచ్చటించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మంచి నీరు, పౌష్టికాహారం అందించాలన్నారు. పిదప నాదెండ్ల మండలం తూబాడు, సాతులూరు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయంలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ డీఎం అండ్ హెచ్.ఓ., డిప్యూటీ ఈ.వో, అధికారులు పాల్గొన్నారు.

పీసీఓడీ సమస్యలపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక మార్కెట్ సెంటర్ నందు ఉన్న హిందూ కళాశాలలో హిందీ విభాగం, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్, హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానా విద్యార్థినులకు పీసీఓడీ సమస్యలపై మంగళవారం సాయంత్రం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ షమ సుల్తానా మహిళల్లో వచ్చే పీసీఓడీ సమస్యలకు గల కారణాలు.. పరిష్కార మార్గాలను విద్యార్థినులకు తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ షమ సుల్తానను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పీఎం ప్రసాద్, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వేణుగోపాల్, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ వి.బ్యూలా రాణి, హిందీ విభాగం అధ్యాపకులు షేక్ బాజీ, డాక్టర్ ఎస్‌వీఎస్ గిరిజ, డాక్టర్ కె.లక్ష్మమ్మ, సీహెచ్.అరుణ, షేక్ హసీన తదితరులు పాల్గొన్నారు.

ఆహారాన్ని తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తీసుకోవాలి

జనరల్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ రాజీవ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మధుమేహం ఉన్న వారు ఆహారాన్ని తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తీసుకుంటే మంచిదని జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ రాజీవ్ బొర్రెడ్డి అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మధుమేహం, థైరాయిడ్, బీపీ సమస్యలు'పై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక శ్రమ లేకుండా.. అనారోగ్యపు ఆహారపు అలవాట్లు.. మానసిక ఒత్తిడులు.. టెన్షన్ వలన నేటి తరంలో 20 సంవత్సరాలు వయస్సు నుంచే మధుమేహ బారినపడుతున్నారని అన్నారు. సాధారణంగా ప్రతి ఆహార పదార్థంలో గ్లైసిమిక్ ఇండెక్స్ ఉంటుందని, తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని తీసుకుంటే రక్తంలో చక్కెర శాతం నియంత్రణలో ఉంటుందన్నారు. షుగర్ వ్యాధి ఉన్న వాళ్లు ఆరెంజ్, బొప్పాయి, జామ, దానిమ్మ లాంటి పండ్లు తీసుకుంటే మంచిదని అన్నారు. సపోట, మామిడి, బత్తాయి, అరటి, సీతాఫలం లాంటి పండ్లు తీసుకోరాదన్నారు. స్వీట్స్‌లో ఎక్కువ చక్కెర ఉంటుందని, ఈ నేపథ్యంలో వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కావాలను కుంటే షుగర్ ఫ్రీతో చేసిన స్వీట్స్‌ను అప్పుడప్పుడు తీసుకోవచ్చని తెలిపారు. రక్తంలో చక్కెర శాతం నియంత్రణ కాక పోతే ఇన్సులిన్ ఇంజెక్షన్ రూపంలో ఇస్తారని పేర్కొన్నారు. ఈ ఆరోగ్య సభకు టీవీ సాయిరాం కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ ఆరోగ్యసభలో కొండా శివరామిరెడ్డి, ముప్పాళ్ళ ప్రసాదరావు, పాములరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి: ముత్యాలంపాడు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు అక్కడి దాతలు అండగా నిలిచారు. మధ్యాహ్నం పూట విద్యార్థులు భోజనం చేసేందుకు అనువుగా స్టీల్ ప్లేట్లు ఇచ్చి దాతృత్వం చాటుకున్నారు. దాతలు మర్రెడ్డ వెంకటరెడ్డి, త్రివేణి దంపతులు రూ.6 వేలతో వాటిని తెచ్చి మంగళవారం మట్టా రెడ్డి, వెంకమ్మ దంపతుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. దాంతో రెండు పాఠశాలల ఉపాధ్యాయులు దాతలను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర-పెదకూరపాడు: వర్షం ప్రభావానికి దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారులు, లాం శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఏవో శాంతి మాట్లాడుతూ మండలంలోని 4700ల హెక్టార్లు వ్యవసాయం సాగు చేస్తున్నారని గత వర్షాలు కారణంగా 600 ఎకరాలు నష్టం జరిగిందని, నష్టపోయిన పత్తి రైతులకు అంచనాలు తయారు చేస్తున్నామని, పై అధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు. పొలాలకు అందించవలసిన యూరియా, సంబంధిత ఎరువుల గురించి వివరించారు.

వరద బాధితులకు చేయూత

విశాలాంధ్ర-పెదనందిపాడు : విజయవాడ వరద బాధితులకు మండల పరిధిలోని పాలపర్రు గ్రామ తెలుగు దేశం మహిళా కార్యకర్తలు, నాయకులు అండగా నిలిచారు. మంగళవారం నిత్యావసరాలు ఆటోలో నింపుకొని పంపినీకి బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వారిలో అద్దంకి శివన్నారాయణ, సుధీర్ బాబు, జయమ్మ, ప్రభాకర్ రావు, వీరయ్య, రమేష్, సాంబశివరావు ఉన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సభ

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన దిశాలి ఐలమ్మ అన్నారు. భూస్వామిల వ్యవస్థ జమిందారులపై తిరుగుబడుచేసి వెనుకబడిన కులాలకు అండగా వుండి ఎన్నోపోరాటాలు చేసిన వీరనారి ఐలమ్మ అని చెప్పారు. చాకలి చెరువు వద్ద గల ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేముల కృష్ణ, షేక్ మీరావలి, అన్నం గణపతి, పెసర్లంక రమణ, మునిపల్లి పార్వతి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత

విశాలాంధ్ర-పొన్నూరు : బాపట్ల జిల్లా కొల్లూరు మండలం చింతమోటు గ్రామంలో వరద ముంపుకు గురైన బాధితులకు ఇన్నర్ వీల్ క్లబ్ పొన్నూరు ఆధ్వర్యంలో నిత్యావసరాల కిట్లను మంగళవారం అందజేశారు. ఆపదల్లో ఉన్న వారికి సహాయం, పేద మహిళలకు చేయూతనివ్వడం, పేద విద్యార్థులకు సహాయాన్ని అందించడం ఇన్నర్ వీల్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని క్లబ్ అధ్యక్షురాలు ఎం.సరోజిని, సెక్రటరీ కొత్తమాసు నాగరాజ కుమారిలు పేర్కొన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు ప్రస్తుతం వరదలు పోటెత్తడంతో పల్లెలు, గ్రామాలు వరద ముంపుకి గురిఅయ్యాయని, వారిని ఆదుకునేందుకు ఒక్కొక్కరికి పెయ్యి రూపాయల రైస్. ఇతర సరుకులు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్తమాసు పద్మజ, బి.శబల, ఆలపాటి శారద, రోటరీ ప్రెసిడెంట్ రావి రాకేష్, కొత్తమాసు రామకృష్ణ, అంబటి వేంకటేశ్వరరావు, యానం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్శకులు తాతినేని ప్రకాశరావు, కె.ప్రత్యేగాత్మల సంస్మరణ

విశాలాంధ్ర-తెనాలి : ప్రజా కళాకారులుగా పేదలపార్టీ కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరి విద్యార్థి యువజన శాంతిస్నేహ సంఘాల్లో పనిచేసిన గొప్ప దర్శకులు తాతినేని ప్రకాశరావు - కె.ప్రత్యేగాత్మలను గుర్తు చేసుకోవడం మన విధ్యుక్త ధర్మమని వక్తలు వారికి జోహార్లర్పించారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ హాలులో మంగళవారం అమర కళాకారుల సంస్మరణలో భాగంగా మూడో రోజు వారి సంస్మరణ జరిగింది. సభకు గాయకుడు, నటుడు, ఫొటోగ్రాఫర్ విజయసారథి అధ్యక్షత వహించారు. సీనియర్ నటుడు, దర్శకుడు చెన్నం సుబ్బారావు తాతినేని ప్రకాశరావు జీవితవిశేషాలను వివరించారు. కృష్ణా జిల్లా వాసిగా అలనాడు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా చేరి గ్రామాలలో పార్టీ బలోపేతానికి నిరంతర కృషి చేసిన వ్యక్తి అన్నారు. పల్లెల్లో ప్రజాసమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించారన్నారు. అదే రీతిలో ప్రజానాట్యమండలి కార్యక్రమాల్లో పాల్గొంటూ గ్రామీణ ప్రాంతాల్లో నాటక సమాజాలను ఏర్పాటు చేసి వాడవాడల ప్రదర్శనలిచ్చి పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళిన వ్యక్తి తాతినేని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిషేధకాలంలో మద్రాసు చేరుకొని సినీరంగ ప్రవేశం చేశారన్నారు. దర్శకునిగా పల్లెటూరు, చరణదాసి, ఇల్లరికం, నిరుపేదలు లాంటి ఎన్నో చిత్రాలకు దర్శకత్వం వహించారని అయినా పార్టీ, ప్రజానాట్యమండలి కార్యక్రమాల్లో పాల్గొన్నారని చెప్పారు. చివరి దశ వరకు కమ్యూనిస్టు పార్టీ నాయకునిగానే గడిపారని వారికి శ్రద్ధాంజలి ఘటించారు. నటుడు విజయసారథి మాట్లాడుతూ దర్శకులు ప్రత్యగాత్మ జీవిత విశేషాలను వివరించారు. ప్రత్యగాత్మ చిన్నతనంలోనే విప్లవ వీరుల జీవితాలను తెలుసుకొని సోషలిస్టు భావాలపై మళ్ళి ప్రజా ప్రదర్శనలిచ్చారని, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నడిపిన ప్రజాశక్తి విలేకరిగా పనిచేశారన్నారు. పార్టీపై నిషేధకాలంలో మద్రాసు చేరుకొని సినీరంగ ప్రవేశం చేశారు. సినీ రంగంలో ఉన్న వామపక్ష భావజాలాన్ని వదులుకోక సినిమాల్లో కూడా ఆ అంశాలను చిత్రీకరించారన్నారు. మద్రాసులో మాదల గంగారావు, టి.కృష్ణ తదితరులతో కలసి పార్టీ కార్యాకలాపాల్లో పాల్గొన్నారన్నారు. దర్శకునిగా సినీరంగంలో విశిష్ట సేవలందించారని చెప్పారు. సినీనటి, డబ్బింగ్ ఆర్టిస్ట్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రత్యగాత్మ కవిగా, జర్నలిస్టుగా, సినీరచయితగా, దర్శకునిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. మనుషులు మమతలు సినిమా ద్వారా మాజీ తమిళనాడు ముఖ్యమంత్రి జయలలితకు అవకాశం కల్పించి దర్శకత్వం వహించిన ఘనత ప్రత్యగాత్మదేనన్నారు. ప్రత్యగాత్మ కథాకథనంలో ఆదర్శం, అభ్యుదయం, ప్రజా జీవితం, మేళవించి కుటుంబ సమేతంగా చూడగలిగే చిత్రాలు తీశారని చెప్పారు. కె.పి.ఆత్మ పేరుతో ఏడు హిందీ చిత్రాలకు దర్శకులుగా పనిచేశారని చెప్పారు. చిలకాగోరింక చిత్రం ద్వారా కృష్ణంరాజు, రమాప్రభలకు అవకాశం కల్పించారని చెప్పారు. కృష్ణా జిల్లా ముదునూరులో జన్మించిన ప్రత్యగాత్మ 2001వ సంవత్సరంలో మద్రాసులో అస్తమించారని వారికి జోహార్లర్పించారు. కార్యక్రమంలో బాలస్వామి, బొల్లిముంత కృష్ణ, బెనహర్, సూర్య, విజయదుర్గ, వీణా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **BASANI JOSEPH ASHOK KUMAR** (Old Name), S/o. **BASANI MARREDDY**, Resident of Door No.6-59, Main Road, Siripuram Village & Post, Medikonduru Mandal, Guntur District - 522401, Andhra Pradesh. I have changed my name as **BASANI JOSEPH ASHOK KUMAR REDDY** (New Name) S/o. **BASANI MARREDDY**. Hereafter my name is known as **BASANI JOSEPH ASHOK KUMAR REDDY** (New Name) S/o. **BASANI MARREDDY.**

బహిరంగ ప్రకటన

గుంటూరు సిటీ, నల్లచెరువు 12/2వ లైను, డోర్ నెం.24-23-51/బిరు కాపురస్తుడను అయిన **తిరుమలశెట్టి చంద్రశేఖర్,S/o. తిరుమలశెట్టి శివయ్య,(Cell:9866353754)**అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా,నా తాలూకు ఆస్థి అయిన వంగిపురం గ్రామ డి.నెం.163/2రు దరిమిలా రెవిన్యూ వారి పాస్ పుస్తకముల రీత్యా డి.నెం.163/2Aరు య.1-03 సెంట్లున్నూ, డి.నెం. 164/5రు య.0-22 సెంట్లున్నూ మరియు డి.నెం.164/8ఏరు య.0-76 సెంట్లున్నూ వెరసి మూడు నెంబర్లు ఏకఖండముగా యున్న య.2-01 సెంట్లు భూమిని నేను ది.27.07.2016న గుంటూరు సిటీ, సాయిబాబా రోడ్, 2వ లైను, డోర్ నెం.4-5-61/22రు కాపురస్తులు వూటుకూరి భీమేశ్వర రావు గారి భార్య వూటుకూరి రమాదేవి గారి నుండి క్రయం పొంది వారిచే నా పేరటికి గుంటూరు సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో **దస్తావేజు నెం.8286/2016రు**గా రిజిస్టరు కాబడినట్టి విక్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ అఫ్ అటార్నీ దస్తావేజు రీత్యా నాకు సంక్రమించి నా స్వాధీనానుభవ హక్కుభుక్తములతో అనుభవించుచున్నట్టి పై తెలిపిన అస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ విక్రయ **దస్తావేజు అయిన దస్తావేజు నెం.3480/2014రు**ను తీసుకొని **ది.10-09-2024**న **ఉ॥గం॥10:00** సమయంలో నేను నా నివాసం నుండి నల్లచెరువు మెయిన్ రోడ్ లో గల జిరాక్స్ షాప్ నందు జిరాక్స్ తీసుకొను నిమిత్తం మోటారు సైకిల్ పై వెళ్ళుచుండగా సదరు పైన తెలిపిన ఒరిజినల్ లింక్ విక్రయ **దస్తావేజు నెం.3480/2014రు** ఎక్కడో పోయినది. ఎంత వెదికినను దొరకలేదు, కావున సదరు ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు అయిన **దస్తావేజు నెం.3480/2014రు** ఎవరికైనా దొరికిన యెడల పైన తెలిపిన నా చిరునామాకు తెలియజేయగలరు మరియు సదరు పైన తెలిపిన ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజును ఉపయోగించి ఎవరైనా ఎటువంటి లావాదేవీలు జరిపిన సదరు లావాదేవీలు నన్ను మరియు సదరు ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజుకు సంబందించిన ఆస్తిని బైండు చేయజాలవు మరియు సదరు వ్యక్తులు నేను తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు భాధ్యత వహించవలసి వస్తుంది.

తిరుమలశెట్టి చంద్రశేఖర్, S/o. తిరుమలశెట్టి శివయ్య
డోర్ నెం.24-23-51/బి, నల్లచెరువు 12/2వ లైను,
గుంటూరు సిటీ, సెల్ : 9866353754

విశాలాంధ్ర

సమస్యను తీర్చిన మంత్రి నాదెండ్ల

విశాలాంధ్ర-తెనాలి : కొలకవరం గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యప్ప స్వామి గుడి, శాంతినగర్ మధ్యన గల ప్రాంతం వర్షపు నీటితో నిండిపోయి ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక నాయకులు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల, వినియోగదారుల సేవా శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంటనే స్పందించి తక్షణమే నీటిని బయటకి తోడి శానిటైజేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మంగళవారం మోటారు ఇంజన్ల సహాయంతో వర్షపు నీటిని కాలువలోకి వదిలారు. ఈ సమస్య పరిష్కరించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

విశాఖ స్టీల్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ను పరిరక్షించాలని, కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని, దాని పరిరక్షణ ఎంతో అవసరమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కావలసిన క్యాప్టివ్ మైన్స్‌ను, వర్కింగ్ క్యాపిటల్‌ను అందించాలన్నారు. గత ఆరు నెలలుగా ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు అందడం లేదని, ఉద్యోగులకూ జీతాల చెల్లింపులో జాప్యం జరుగుతోందని చెప్పారు. అలాగే ఉద్యోగుల నుంచి తీసుకున్న పీఎఫ్, ఈపీఎఫ్‌ఓకు జమకావడం లేదని, లోన్ రికవరీల విషయంలోనూ ఇదే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

వరద బాధితులకు అండగా సీపీఐ

విశాలాంధ్ర - కారంపూడి : విజయవాడ వరద బాధితులకు మండల సీపీఐ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచారు. మంగళవారం మండల కార్యదర్శి షేక్ సైదా ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకటశివయ్య, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు ఏకే నాగమణి, శశిదేవి పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దానాలలో అనేక రకాలు ఉన్నా, అన్నిట్లోకి అన్నదానం మహాదానమని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని శారదాకాలనీ, వేణుగోపాల్‌రావు నగర్, మద్దిరాల కాలనీ తదితర చోట్ల వినాయక విగ్రహాల ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని ఎమ్మెల్యే పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ ప్రజాకవిగా దర్శి శేషారావు

విశాలాంధ్ర-పెదకూరపాడు : అంతర్జాతీయ స్థాయిలో శ్రీ కళా వేదిక తెలుగు సాహిత్యంలో కృషి చేస్తుంది. ఇటీవల ఆ సంస్థ ఆధ్వర్యంలో తెలుగుజాతి కీర్తి శిఖరం ఎన్టీఆర్ అనే అంశంపై కవితా పోటీలు నిర్వహించింది. వాటిలో పెదకూరపాడు గ్రామానికి చెందిన ప్రజా కవి, రచయిత దర్శి శేషారావు టాప్ టెన్‌లో ఉత్తమ ప్రజాకవిగా విజేత వరుసలో నిలిచారు. ఆ సంస్థ విజేతగా నిలిచినందుకు ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందించారు. ఇప్పటికే అతను పలుమార్లు అవార్డులు అందుకున్నారు. సత్కారాలు పొందారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపేయాలని రాస్తారోకో

విశాలాంధ్ర-నరసరావుపేట: విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించాలని, ప్రైవేటీకరణ వెంటనే నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నరసరావుపేట పట్టణంలో మంగళవారం ప్రదర్శన నిర్వహించి, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మాలనే దురుద్దేశాన్ని విడనాడాలని, స్టీల్ ప్లాంట్‌కు మరిన్ని ఘనులు కేటాయించి కాపాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రా రాష్ట్రంలో ఉన్న ఒకే ఒక భారీ పరిశ్రమ స్టీల్ ప్లాంట్‌ను అమ్మాలని చూస్తే కార్మిక సంఘాలు చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వెయ్యి రోజులకు పైగా విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం దీక్షలు కొనసాగిస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ ఏఐటీయూసీ నాయకులు దాసరి వరహాలు, ఎస్.కె చిన్న జాను సైదా, నాగేశ్వరరావు, గౌస్, జక్రం, డేవిడ్, బ్రహ్మయ్య, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దాచేపల్లి: విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ మంగళవారం దాచేపల్లిలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు రోడ్డెక్కారు. నారాయణపురం లోని పార్టీ కార్యాలయం నుంచి ప్రదర్శన చేసుకుంటూ జాతీయ రహదారి పైకొచ్చి బంగ్లాకూడలి ప్రాంతంలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పల్నాడు జిల్లా కార్యదర్శి కొమెర వెంకట్రావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీపీఐ, ఏఐటీయూసీ సంయుక్త పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్, మందపాటి రమణారెడ్డి, వేముల వెంకటరెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, తమ్మిశెట్టి శ్రీరాములు, యడ్ల భాస్కర్ , గంగారం వలీ, రాజశేఖర్, కృష్ణమూర్తి, ఆనంద్ కుమార్, నాగరాజు, కొల్లూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరలపాటి జానీ, ప్రజా సంఘాల నాయకుడు కోలా నవజ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ రహదారికి ఇరువైపుల నిలిచిన వాహనాలను (ట్రాఫిక్) పోలీసులు క్రమబద్ధీకరించారు.

వరద బాధితులకు ఎస్ఆర్ఎం బాసట

విశాలాంధ్ర-మంగళ గిరి : విజయవాడ వరద బాధితులకు ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ బాసటగా నిలిచింది. వరదల వల్ల తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న విజయవాడ లోని పలు ప్రాంతాల బాధితులకు మూడు రోజుల పాటు ఆహార పొట్లాలు, పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేసింది. గడచిన శుక్రవారం మొదలైన పంపిణీ కార్యక్రమం సోమవారం వరకూ కొనసాగింది. వరద బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ ఏర్పాట్లు చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, యూనివ ర్సిటీ సీఎల్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్, మేనేజర్లు చంద్రప్రభు, వేణుగోపాల్, శివకుమార్లు పంపిణీ బాధ్యతలను నిర్వర్తించారు.

ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక, వీర వనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తి అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక చుట్టుగుంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వర్ రావు పాల్గొన్నారు.

వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వర్షాకాలంలో వచ్చే నీళ్ల విరోచనాలు, టైఫాయిడ్, పచ్చ కామెర్లు, కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగు, చికెన్ గునియా, మెదడు వాపు వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డిఎంహెచ్ఓ)అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. తాజా ఆహార పదార్థాలు, అప్పుడే వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, అదేవిధంగా మంచి నీరు, ఆహారంపై శుభ్రమైన మూతలు ఉండేలా చూసుకోవాలని, ఇంటి లోపల, బైట దోమలు కానీ, ఈగలు లేకుండా ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వంట చేసే ముందు.. భోజనం చేసే ముందు..మల విసర్జనకు తర్వాత సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, ఈగలు వాలిన పదార్థాలను(జంక్ ఫుడ్) తీసుకోరాదని తెలిపారు. ప్రతి దినం స్నానం చేసి ఉతికిన బట్టలను ధరించాలని, తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.

వరద బాధితుల సహాయార్థం సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర-దాచేపల్లి : సీపీఐ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు విజయవాడ వరద బాధితులకు దాచేపల్లి సీపీఐ, ఏఐటీయూసీ విభాగాలు బాసటగా నిలిచాయి. వారందరికీ అండగా ఉండి మరింత తోడ్పాటు అందించేందుకు మంగళవారం ప్రజల నుంచి విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టారు. దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. నాయకులు దాచేపల్లి, నారాయణపురంలోని అన్ని దుకాణాలకు తిరిగి వ్యాపారస్తుల నుంచి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి మాట్లాడుతూ సహకరించిన వ్యాపారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు షేక్ హుస్సేన్, కొమెర వెంకట్రావు, వేముల వెంకటరెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, తమ్మిశెట్టి శ్రీరాములు, యడ్ల భాస్కర్, గంగారం వలీ, రాజశేఖర్, కృష్ణమూర్తి, ఆనంద్ కుమార్, నాగరాజు, కొల్లూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరలపాటి జానీ, ప్రజా సంఘాల నాయకుడు కోలా నవజ్యోతి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెదకూరపాడు: సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల పరిధిలోని 75 తాళ్లూరు పరస గ్రామాలలో మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో వరద ముంపునకు గురై సర్వం కోల్పోయిన వరద బాధితులకు సహాయార్థం విరాళాలు వసూలు చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వ్యాపారులు, టీ స్టాల్స్, ప్రజల ఉంచి విరాళాలు సేకరించినట్లు పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాభావంతో ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. స్పందించిన ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ నాయకులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

నిప్పుకణిక చాకలి ఐలమ్మ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక, వీర వనిత చాకలి ఐలమ్మ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భముగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే గళ్లా మాధవి పూలమాలలు వేసి ఘనముగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లేశ్వరావు, కిరణ్, పూర్ణ, లక్ష్మయ్య, మల్లె ఈశ్వరావు, వేములకొండ శ్రీనివాస్, చంద్రగిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు ఎమ్మెల్యే జీవీ విరాళం

విశాలాంధ్ర-వినుకొండ: విజయవాడ వరదబాధితుల సహాయార్థం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భారీ విరాళం ప్రకటించారు. శివశక్తి బయో టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ, శివశక్తి ఫౌండేషన్ ద్వారా సీఎం చంద్రబాబును కలిసి రూ.25 లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తామన్నారు. మంగళవారం బొల్లాపల్లి మండల టీడీపీ నాయకులు విరాళాలు సేకరించి నిత్యావసర సరుకులు కొనుగోలు చేశారు. సరుకుల వాహనాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు జెండా ఊపి ప్రారంభించారు. వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుంచి వాహనాలను విజయవాడకు పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ విజయవాడ వరద విలయం, బాధితుల దయనీయ పరిస్థితులు తన మనసును ఎంతో కలిచి వేశాయన్నారు. అందుకే వారికి తనవంతు చేతనైన సాయం చేయాలని రూ. 25 లక్షల రూపాయలు విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో బొల్లాపల్లి, మూగచింతలపాలెం, మాలపాడు, గంగులపాలెం గ్రామాల నుంచి విరాళాలు సేకరించి విజయవాడ వరద ముంపునకు గురై నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. విరాళాలు సేకరించి 40 క్వింటాళ్ల బియ్యం, కందిపప్పు, పామాయిల్‌ను బాధితుల కోసం పంపారన్నారు. విరాళాలు సేకరించిన బొల్లాపల్లి కోటేశ్వరరావు, సుభాని, జానీబాషా, మన్నెయ్య, వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, షేక్ మౌలాలి, రంగయ్య, తదితరులను అభినందించారు. వరద బాధితులను ఆదుకోవడానికి సహాయం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, ఆరెకట్ల వాసుదేవరెడ్డి, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, ఎలిశెట్టి రంగయ్య, హనుమా నాయక్, బా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కోటేశ్వరరావు, ఏడుకొండలు, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'వివేకానంద' విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు

విశాలాంధ్ర-చల్లపల్లి: డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ ఆరవ సెమిస్టర్ ఇంటర్న్‌షిప్ లో భాగంగా కాలేజీలో ఏర్పాటు చేసిన ఉన్నతి కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు థాట్ వేవ్ సాఫ్ట్ వేర్ కంపెనీలో జాబ్ ట్రైనింగ్ పొందిన మా కాలేజీ విద్యార్థులు టి.సి.ఎస్ మరియు థాట్ వేవ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ లో 12 మంది విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు తెలిపారు. హైదరాబాదులోని బాస్ సాఫ్ట్వేర్ కంపెనీలో మార్గం భాగ్యశ్రీ (బిఎస్సి) జవ్వాజి బాల మేఘన (బీఎస్సీ) చిరకల నాగ భవాని (బీకాం) లు ఇంటర్వ్యూలో సెలెక్ట్ ఉద్యోగం లో చేరినట్లు వివరించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు, కంప్యూటర్ లెక్చరర్ పంచకర్ల శంకర్ మరియు బాస్ కంపెనీ సీఈవో సి. రాజేష్ అభినందనలు తెలియజేశారు.

నగరంలో ఉరుకు పట్టేలా చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: విజయవాడ నగరంలో ఉరుకు పటేల చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా లబ్బీపేట లోని ఒక హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హీరో తేజస్ కంచర్ల మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీ వినాయక చవితి సందర్భంగా విడుదల చేసిన ఉరుకు పటేలా చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ చిత్రంలో లవ్,కామెడీ, థ్రిల్లర్ అంశాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. దర్శకుడు వివేక్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తీయడం జరిగిందని నిర్మాణ విలువలు కూడా బాగున్నాయని ఆయన పేర్కొన్నారు. కాలేజీలకు వెళ్లిన సందర్భంలో విద్యార్థుల నుంచి వస్తున్న స్పందన మరువలేనిది అన్నారు. అనంతరం హీరోయిన్ కుష్బూ చౌదరి మాట్లాడుతూ తన మొదటి చిత్రం ఉరుకు పట్టేలా విజయవంతం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అఖిలాంధ్ర ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించి తమను ఆదరించాలని ఆమె కోరారు

వరద బాధితులకు ఆల్‌మైటీ క్లబ్ నిత్యావసరాలు

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్: వరద ముంపు ప్రాంతాలైన రాజరాజేశ్వరపేట, సింగ్ నగర్, చిట్టినగర్, పైపుల రోడ్డు, రాజీవ్ నగర్ మంబే కాలనిలలో సర్వం కోల్పోయిన బాధితులకు ఫ్లడ్ రిలీఫ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ మంత్రి నారాయణ మాట్లాడుతూ సెప్టెంబర్ 4 నుంచి దహించు అగ్ని మినిస్ట్రీస్ ఆల్ మైటీ క్లబ్ అధ్వర్యంలో ప్రతిరోజూ 500 మందికి 4 వేల రూపాయల విలువైన నిత్యవసర సరుకులు అందించారు. గడచిన 34 సంవత్సరాలుగా డాక్టర్ థామస్ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించారన్నారు. దహించి అగ్ని మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ అరుల్ థామస్ మాట్లాడుతూ అందరికీ సహాయం చేయటంలో తాము ముందుటామన్నారు. ఈ వరదలు తగ్గాలని తను, తన ప్రార్థనా బృందం దేవుడిని ప్రార్థిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటి ఎమ్మెల్యే కొండబాబు, తెలుగు దేశం పార్టీ నేషనల్ స్పోక్ పర్సన్ పట్టాభిరామ్ , మాజీ మంత్రి పీతల సుజాత, ఎండి క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ అమర్లపూడి శేఖర్, పాస్టర్లు జోసఫ్ అలెక్స్, ఆనంద్ సునీల్ ఆల్ మైటీ క్లబ్ మెంబర్ ఆశీర్వాదం పాల్గొన్నారు.

స్టేట్ ఇన్విటేషనల్ కరాటేలో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ ,ద్వితీయ ,తృతీయ స్థానాలు సాధించి విజయకేతనం ఎగురవేసారని కొమ్మారెడ్డి హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మంగళవారం పాత్రికేయులకు తెలిపారు .ప్రకాశం జిల్లా ఒంగోలు లో మహలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు 1 -9 -2024 వ తేదిన ఆంధ్రప్రదేశ్ సికోకాయ్ కరాటే ,స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ప్రకాశం జిల్లా వారి అనుబంధ సంస్థ అయిన సిద్దార్ధ కరాటే డో అకాడమి వారిచే నిర్వహించబడిన ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ - 2024 నందు వివిద రాష్ట్రల నుండి దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారని కిషోర్ తెలిపారు .అందులో పాల్గొన్న కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులైన పి యోక్షిత (5 వ తరగతి) 10 సం ,,ల కట విభాగంలో ప్రథమ స్థానం ,ఎ విష్ణు శ్రీ (6 వ తరగతి) 14 సం ,,ల కట విభాగంలో ద్వితీయ స్థానం ,ఆర్ రొనిత్ శామ్యూల్ (1 వ తరగతి) 5 సం ,,ల కట విభాగంలో తృతీయ స్థానాన్ని సాదించారన్నారు .ఇంతటి ఘనవిజయాన్ని సాదించిన విద్యార్థులను ,వారికి తర్ఫీదునిచ్చిన కోచ్ ఎస్ వెంకటేశ్వరరావును పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ,పాఠశాల సెక్రెటరీ ,కరస్పాండెంట్ కె ఎస్ వి జి శోభ ,ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు ,ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు ,తొటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

మోటార్ ఇన్సూరెన్స్ స్కామ్‌కు వ్యతిరేకంగా అకూలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): లక్షలాది బైక్ యజమానులను రక్షిస్తుంది మరియు అవగాహనను ప్రోత్సహిస్తుంది. ప్రముఖ డైరెక్ట్-టు-కస్టమర్ బీమా సంస్థ అయిన అకూ ఒక ముఖ్య మైన ఆన్‌లైన్ మోటార్ ఇన్సూరెన్స్ స్కామ్‌ను ఛేదించింది. తమ ప్రైవేట్ ఫోర్-వీలర్ వాహనాలు, వాణిజ్య వాహనాలకు గాను తప్పుగా ద్విచక్ర వాహన బీమా పాలసీలను కొనుగోలు చేస్తున్న వ్యక్తులకు సంబంధించి 200 మోసపూరిత కార్యకలాపాలను కంపెనీ ఇప్పటివరకు గుర్తించింది. ఐపీసీ సెక్షన్ 420 (మోసం), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం కింద దేశవ్యాప్తంగా ఈ మోసగాళ్లపై అకూ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయ బడ్డాయి.

స్కూల్ గేమ్స్ కార్యదర్శి గా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఎన్ టి ఆర్ జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి గా ఎం శ్రీనివాసరావు నియామకమయ్యారు.ఈ మేరకు జిల్లా విద్యా శాఖ కార్యాలయపు అదనపు సంచాలకులు కె వి యస్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు అందజేశారు.ఈ పదవీ కాలం 2024-2026 విద్యా సంవత్సరం వరకు కొనసాగుతుందని ఉత్తర్వు లలో పేర్కొన్నారు.ఈ సందర్భం గా ఎన్ టి ఆర్ జిల్లా రాష్ట్రం లో ప్రథమ ,ద్వితీయ స్థానాల్లో స్కూల్ గేమ్స్ వియవంతం గా కొనసాగుతుందని మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా అడుగులు వేస్తామని శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు ను పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు .

వరద ప్రభావిత కస్టమర్లకు బజాజ్ అలియంజ్ సాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి, ఆస్తికి విస్తృత స్థాయిలో నష్టాన్ని కలిగించాయని, రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావితం వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని అందించనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తమ నిబద్ధతను తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందన్నారు. కస్టమర్ సపోర్ట్ కోసం అత్యవసర టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 209 7072 ఏర్పాటు చేశామని, సులభమైన క్లెయిమ్ ప్రాసెసింగ్ సదుపాయాన్ని అందించేందుకు బజాజ్ అలియాంజ్ తన కస్టమర్లకు షేర్ చేసిన ఎస్ఎంఎస్ అడ్వైజరీలో క్లెయిమ్ రిజిస్ట్రేషన్ లింకులు చేర్చబడ్డాయని చెప్పారు.

వరద బాధితులకు అండగా విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

- సీఎం సహాయ నిధికి డాక్టర్ జి. శరత్ బాబు రూ. 5 లక్షల విరాళం
- వరద బాధితులైన తమ హాస్పిటల్ సిబ్బందికి రూ. 6 లక్షల సహాయం
- రూ. 5 లక్షల చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేసిన డాక్టర్ జి. శరత్ బాబు, డాక్టర్ జి. ప్రశాంతి



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.. ఇటీవల సంభవించిన వరదల్లో నష్టపోయిన బాధితులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి సహాయ నిధికి హాస్పిటల్ చైర్మన్, ప్రఖ్యాత నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జి. శరత్ బాబు రూ. 5 లక్షల విరాళాన్ని అంద జేశారు. డాక్టర్ జి. శరత్ బాబు, డాక్టర్ జి. ప్రశాంతి దంపతులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి రూ. 5 లక్షల విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విజయ సూపర్ స్పెషాలిటీ అధినేత శరత్ బాబును సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందజేయడమే కాకుండా, తమ హాస్పిటల్ సిబ్బందిలో కొందరు వరద కారణంగా నష్టపోయినట్లు తెలుసుకున్న విజయ సూపర్ స్పెషాలిటీ యాజమాన్యం.. వారికి తక్షణం సాయమందించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న సిబ్బందికి రూ. 6 లక్షలతో సహాయ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. శరత్ బాబు మాట్లాడుతూ, ప్రజారోగ్య సంరక్షణ కోసం తాము నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాము అండగా నిలుస్తామని, వరద కారణంగా నష్టపోయిన తమ సిబ్బందికి అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తామని వెల్లడించారు. కష్ట కాలంలో తమకు చేయూతనందించిన హాస్పిటల్ యాజమాన్యానికి విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు.